మనం కర్నూలు

మంగళవారం | 2 | జనవరి | 2018 | పేజీలు : 16

నేరాలు పెరిగాయి

డీఎస్పీ మాధవ రెడ్డి

2 లో



తొలగని ఉత్కంఠ

కనిపించని పెద్దపులి జాడ







ఆత్మకూరు, జనవరి 01, (మనం న్యూస్) : 15 రోజులు దాటిన పెద్దపులి మిస్టరీ వీడలేదు. కనిపించ కుండా పోయిన పెద్దపులి జాడ కోసం అటవీ అధికారులు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టినా నేటి వరకు మిస్టరీని చేధించలేకపోయారు. దీంతో పెద్దపులి ప్రాణాలతో ఉందా?లేదా? అనే ఉత్కంఠత వీడలేదు. ఆత్మకూరు అటవీ డివిజన్ వెలుగోడు రేంజ్ పరిధిలో జమ్మి నగర్‌తాండా సమీపంలోని పొలాల్లో ఉన్న పెద్ద పులి పిల్లలను డిసెంబర్ నెల 16వ తేదీన ఆత్మకూరు డిఎఫ్ఓ సెల్వం ఆధ్వర్యంలో మత్తు మందునిచ్చి బంధించిన విషయము పాఠకులకు విదితమే. పిల్లలతో పాటు ఉన్న తల్లి(పెద్ద పులి) నేటికి జాడ తెలియక పోవడం పలు అనుమానాలకు తావీస్తుంది. 15 ఏప్రిల్ 2017 న కంపార్టుమెంటల్ 668లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కెమెరాలో తల్లితో పాటు పిల్లలను ఫోటోలో ఉన్నట్లు తెలిసింది. అలాగే జమ్మినగర్ డాండా సమీపంలో మూడు నెలల నుండి పులి పిల్లలతో పాటు తిరుగుతుందని రైతులు సంబంధిత గార్డు, అటవీ శాఖ అధికారులకు తెలిపినప్పటికి స్పందించలేదని స్పష్టం అవుతుంది. సుమారు సంవత్సరం వయస్సు కలిగిన పులి పిల్లలు మిగతా 2లో...



7న ముఖ్యమంత్రి రాక

- రూ.80 కోట్లతో నిర్మించిన సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభం
- జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం

2 లో

అంబా భవానీ రథోత్సవం

రమణీయం...

- అంగరంగ వైభవంగా అమ్మవారి రథోత్సవం వేడుకలు నిర్వహణ
- మారుమోగిన శాంభవీ మాత నామస్మరణం
- రథోత్సవ వేడుకల్లో నాయకులు పాల్గొన్న వైనం

2 లో







7న ముఖ్యమంత్రి రాక

ఆత్మకూరు, జనవరి 01 (మనం న్యూస్): ఈ నెల 7 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభిస్తారని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే అతి పెద్ద సాగునీటి చెరువు సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని తన తండ్రి బుడ్డా వెంగళ రెడ్డి కన్న కలలు సాకారం అయ్యాయన్నారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా సీతారామి రెడ్డి సిద్ధాపురం ఎత్తిపోతల పథకానికి సర్వే చేయించారన్నారు. అప్పటి నుంచి ఎన్నో ఒడిదుడుకుల మధ్య కాంగ్రెస్ హయాంలో ఈ పథకానికి శంకుస్థాపన జరిగిందన్నారు. కాంగ్రెస్ హయాంలో జల ప్రాజెక్టులన్ని ధన యజ్ఞంగా మారడంతో పథకం కుంటుపడిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అలాగే నియోజక వర్గ అభివృద్ధి కోసం వైఎస్ఆర్ పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచిన నేను టిడిపిలో చేరడం జరిగిందన్నారు. టిడిపిలో చేరిన వెంటనే సిద్ధాపురం ఎత్తిపోతల పథకంపై దృష్టి సారించి ముఖ్యమంత్రి సహకారంతో త్వరితగతిన పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ పథకానికి వెలుగోడు జలాశయం నుంచి సిద్ధాపురం చెరువుకు నీటిని ఎత్తిపోతల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పథకం ప్రారంభోత్సవంతో పాటు ఆత్మకూరు మండలంలో జరిగే జన్మభూమి పండుగ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కేక్ను కట్ చేసి నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నియోజక వర్గ అభివృద్ధి పాటుపడుతున్న సియం చంద్రబాబుకు, ప్రోత్సాహిస్తున్న నియోజక వర్గ ప్రజలకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజక వర్గంలోని అధికారులు, టిడిపి నాయకులు, ప్రజలు, విద్యాసంస్థల ప్రతినిధులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ రాజశేఖర్ బాబు, టిడిపి నాయకులు యుగంధర్ రెడ్డి, రామ్మూర్తి, వరాల మాలిక్, కృష్ణగౌడు, మహేశ్వరయ్య పాల్గొన్నారు.

రమణీయం అంబా భవానీ రథోత్సవం

కోసిగి, జనవరి 01 (మనం న్యూస్) : నిత్య పూజలు అందుకొంటూ, శాంభవీ మాతగా కొండపై కొలువుదీరిన అంబా భవానీ రథోత్సవం సోమవారం వేలాది మంది భక్తుల మధ్య రమణీయంగా సాగింది. కోసిగి మండల పరిధిలోని అర్లభండ గ్రామంలో స్థానిక మఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ మర్రిస్వామి, రత్నమాంబ ల ఆధ్వర్యంలో తెల్లవారు జాము నుండి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేయించి ఫల పుష్పాభిషేకాలు, మహా మంగళ హారతులతో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంకాలం వేదపండి తులు మంత్రాలు పటిస్తుండగా పీఠాధిపతుల పై పూలు వర్షం కురిపిస్తూ రథం వరకు మంగళ వాయిద్యాలతో ఊరేగించారు. అక్కడ పీఠాధిపతి మర్రిస్వామి పూజలు చేయగా వేలాది మంది భక్తులు శాంభవీ మాత నామాన్ని జపిస్తుండగా సుమారు 400 మీటర్ల దూరం వరకు రథోత్సవం నిర్వహించి తిరిగి యధా స్థానానికి చేర్చారు. వేలాది మంది భక్తుల మధ్య అమ్మవారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించగా, రథోత్సవ వేడుకల్లో ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా యస్ ఐ అశోక్ కుమార్ బందో బస్తును ఏర్పాటు చేశారు. వేడుకల్లో టీడీపీ నాయకులు : అత్యంత రమణీయంగా సాగిన అంబా భవానీ రథోత్సవ వేడుకల్లో టీడీపీ మంత్రాలయం ఇంఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి, కోసిగి, కౌతాళం మండలాల నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, వక్రాని వెంకటేశ్వర్లు, గోతులదొడ్డి ఉలిగయ్య తదితరులు పాల్గొని ముక్కులు తీర్చుకున్నారు. నాయకులను మఠం పీఠాధి పాటి మర్రిస్వామి ఆశీర్వదించారు.

నేరాలు పెరిగాయి

ఆత్మకూరు, జనవరి 01 (మనం న్యూస్) : ఆత్మకూరు సబ్ డివిజన్లో 14 శాతం నేరాలు పెరిగాయని డిఎస్పీ మాధవ రెడ్డి అన్నారు. సోమవారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016 సంవత్సరం కంటే 2017 లో నేరాల సంఖ్య స్వల్పంగా పెరిగిందని అయితే సబ్డివిజన్ మొత్తం ప్రశాంతంగా ఉందన్నారు. 2017 లో 1282 కేసులు నమోదయ్యాయని వాటిలో 563 కేసులు దర్యాప్తులో ఉన్నాయన్నారు. మహిళల హింసా కేసులు 2017 లో కేవలం 180 మాత్రమే నమోదయ్యాయని అన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసులు స్వల్పంగా 2016 లో 15 కేసులు నమోదు కాగా కేవలం 4 కేసులు అదనంగా పెట్టడం జరిగిందన్నారు. డివిజన్లోని 6 ఫ్యాక్షన్ గ్రామాలలో ఎలాంటి కేసు నమోదు కాలేదన్నారు. 163 కేసుల్లో 99,76,720 నగదును రికవరీ చేయడం జరిగిందన్నారు. మహిళల రక్షణలో భాగంగా షీ టీమ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 14850 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి దాదాపు 42 లక్షల రూపాయలను వసూలు చేయడం జరిగిందన్నారు. హైవే పెట్రోలింగ్లో భాగంగా రెండు వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి స్పీడు బ్రేకర్లు, రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు దగ్గర కావడానికి ఫ్రెండ్లీ పోలీసు కార్యక్రమాన్ని ప్రచారం చేస్తామన్నారు.

తొలగని ఉత్కంఠ

..మొదటి పేజీ తరువాయి

జమ్మినగర్ తాండా సమీపంలో ఉండగా రైతులు అధికారులకు సమాచారం అందించారు. దీంతో నాలుగు రోజుల పాటు శ్రమించిన అధికారులు ఒక పులి పిల్లను మాత్రమే బంధించగలిగారు. మరొక పులి పిల్ల మరణించడం జరిగింది. ఆ సమయంలో తల్లి (పెద్దపులి) జాడ లేదు. అప్పటి నుండి ఇప్పటి వరకు పులులు సంచరించే ప్రాంతాలు, నీటి మడుగుల దగ్గర అధికారులు ప్రత్యేక కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించినప్పటికి పులి జాడ కనిపించలేదు. ఇంతకు పులి ఉందా? లేదా? అన్నది అధికారులు ధృవీకరించలేకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. మర ణించిన పులిపిల్లను పశువైద్యాధికారులు శవపరీక్షలు చేయగా కడుపులో కోడి కాళ్ళు, రెక్కలు వంటి వ్యర్థ పదార్థాలు ఉన్నట్లు సమాచారం. సంవత్సరం వయస్సు కలిగిన పెద్దపులి వేటాడటం తెలియకపోవడం, వేటలో మెలకువలు రాకపోవడం వ ల్ల ఆకలితో వ్యర్థ పదార్థాలను తిన్నట్లు అవగతమవుతుంది. అంతే కాక అభయారణ్యంలో విచ్చలవిడిగా వెదురు నరికి వేత, ఆవులు, గొర్రెలు లోతట్టు ప్రాంతాలకు సైతం మేతకోరకు వెళ్ళడం, నీటి ప్రాంతాలలో మనుషుల కదలికలు అధికమవడం వంటివి నిత్యకృత్యమయ్యాయి. విధి నిర్వాహణలో క్రింది స్థాయి సిబ్బంది అరణ్యంలో దృష్టి కేంద్రీకరించక పోవడంతో పాటు, కొంతమంది స్మగ్లర్లతో సన్నిహితంగా మెలగడం వంటి చర్యలు పెద్దపులి పిల్ల మరణానికి, తల్లి కనిపించక పోవడానికి ప్రధాన కారణమయ్యాయి. ఆత్మకూరు డివిజన్కు ఐ.ఎఫ్.ఎస్ అధికారిణి డి.ఎఫ్.ఓగా నియామకం చేపట్టిన క్రింది స్థాయి సిబ్బందిని గాడిలో పెట్టడంలో విఫలం అయ్యారనే విమర్శలకు తావిస్తుంది. అర ణ్యంలో నెలకొన్న విపత్కర పరిస్థితుల వల్ల జాతీయ జంతువు పెద్దపులి ఇలా అరణ్య సమీప పొలాలలో సంచరించే పరిస్థితులు నెలకొన్నాయని వన్యప్రాణి ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై నాగార్జున సాగర్ - శ్రీశైలం పులుల అభయారణ్య ప్రధానాధికారి శరవణన్ మాట్లాడుతూ తల్లి పులి జాడ కనుగోనేందుకు ప్రధాన ప్రాంతాలలో ప్రత్యేక కెమెరాలను ఏర్పాటు చేసి బృందాలు గాలిస్తున్నాయన్నారు. ఆత్మకూరు అటవీ డివిజన్తో పాటు మార్కాపురం, నంద్యాల సరిహద్దులుగా ఉన్నాయని ఆ డివిజన్ల నుండి పూర్తి సమాచారం ఇంకా రాలేదన్నారు. పులి ఇతర డి విజన్లలో ఉంటుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

స్పందించిన ప్రభుత్వ యంత్రాంగం

సంప్రదాయంగానే ఇరువర్గాల ఇష్టప్రకారమే జరగాలి

బలవంతం చేస్తే చట్టరీత్యా నేరం

దళిత కాలనీని సందర్శించిన ప్రభుత్వం అధికారులు

నిత్యవసర సరుకులు వెంటనే పంపిణీ చేయండి

రుద్రవరం, జనవరి 01, మనం న్యూస్: జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, జిల్లా ఎస్పీ గోపీనాథ్జెట్టి ల ఆదేశాల మేరకు అధికారుల యంత్రాంగం రుద్రవరం మండలం నక్కల దీన్నే గ్రామాన్ని సందర్శించారు. సోమవారం రుద్రవరం మండలం



తహసీల్దార్ శివ రాముడు నక్కల దీన్నే గ్రామంలో దళిత కాలనీల్లో నీటి సరఫరా చేసే కొళ్ళాయిలను

తొలగించిన సంఘటనా స్థలంలో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో సాంప్రదాయంగానే ఇరువర్గాల ఇష్టప్రకారమే ఎట్టి పనులు చేసుకోవాలని తెలియజేశారు. గ్రామంలో ఈ సమస్య బాలయ్య మృతదేహానికి అంత్యక్రియల విషయంలో సమస్య తలెత్తిందని తెలియజేశారు. దళితులను ఎట్టి పనుల విషయంలో బలవంతం చేస్తే చట్టరీత్యా నేరమని ఆయన అన్నారు. గతంలో గ్రామంలో నలుగురు ఎట్టి పనులు చేస్తూ ఉండేవారని వారిలో ఇద్దరు వారిలో ఇద్దరు గ్రామం వదిలి వెళ్లడంతో మిగిలిన ఇద్దరిపై పనిభారం పడడంతో వారు చేయలేకపో తున్నామని తెలిపారని తహసీల్దార్ శివ రాముడుతెలిపారు. గ్రామంలోని దుకాణదారులకు దళితులకు నిత్యవసర సరుకులు విక్రయించాలని దుకాణదారులను ఆదేశించారు. ఈ విషయమై అధికారులు గ్రామస్తులను వివరణ అడగగా మాకేం తెలియదు ఇది గ్రామ పెద్దల నిర్ణయం అని అన్నారని తహసీల్దార్ తెలిపారు. గ్రామంలో తహసీల్దార్ తోపాటు సిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ బాబు, రుద్రవరం ఎస్సై హనుమంతయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏ. ఈ. రామకృష్ణ నాయక్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రాలయం అభివృద్ధే ధ్యేయం

టిడిపి ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి



కౌతాళం జనవరి01 (మనం న్యూస్): మంత్రాలయం నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయమని టిడిపి ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. సోమవారం నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ఆయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు తీసుకొని వచ్చిన కేక్ను కట్చేశారు. అనంతరం ఆయనను టిడిపి నాయకులు, కార్యకర్తలు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తాను ఓడిపోయినా నియోజకవర్గ ప్రజలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ నియోజవకర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకొని పోతున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో ఇప్పటి వరకు నియోజకవర్గంలో దాదాపు రూ.80కోట్లతో పలు అభివృద్ధి పనులను చేపట్టగా మరో రూ.60కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపామన్నారు. కౌతాళం మండలంలో 12 గ్రామాలకు త్రాగునీటిని అందించడం కోసం వల్లూరు వద్ద రూ.6కోట్లతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నిర్మిస్తున్నామన్నారు. కౌతాళం నుండి కుప్పగల్ వరకు రూ.10.5 కోట్లతో డబుల్ లైన్ రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. 2019 ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గం నుండి టిడిపి జెండాను ఎగురవేద్దామన్నారు. కౌతాళం మండలంలో నూతన సంవత్సర వేడుకలను యువత ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నారులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య, మాజి ఉరుకుంద ఈరన్న చైర్మెన్ చెన్నబసప్ప, సింగిల్విండో అధ్యక్షుడు అడివప్పగౌడ్, ఉపాధ్యక్షుడు వెంకటపతిరాజు, తెలుగుయువత జిల్లా కార్యదర్శి సురేష్నాయుడు, యువ నాయకులు సతీష్నాయుడు, టిడిపి



నాయకులు రామలింగ, సిద్దప్ప, రంగస్వామి, చంద్ర, ఈరన్న, సోద్రిబసవరాజు, గోవిందు, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించండి

కౌతాళం జనవరి 1 (మనం న్యూస్): గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం డివిజన్ నాయకుడు మల్లయ్య, మండల కార్యదర్శి లింగన్న కోరారు. సోమవారం మండల పరిధిలోని కామవరం గ్రామంలో సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో తుంగభద్ర దిగువకాలువ, తుంగభద్ర నది ప్రవహిస్తున్నా ప్రజలు మాత్రం తాగు, సాగునీటి తో ఇబ్బందులు పడుతున్నా పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని పచ్చ చొక్కాల వారికే పరిమితమ య్యాయని దుయ్యబట్టారు. పార్టీలకు అతీతంగా



పాలకులు, అధికారులు సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10, 11, 12 తేదీలలో ఆలూరులో జరిగే జిల్లా 21వ



మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గిరప్ప, తిక్కయ్య, వెంకటేశ్, వీరేశ్‌లు పాల్గొన్నారు.

నేటి నుంచి 5వ విడుత జన్మభూమి మాఊరు

మంత్రాలయం ప్రతినిధి జనవరి01 (మనం న్యూస్): ఈ నెల 2వ తేదీ నుంచి 5వ విడుత జన్మభూమి మాఊరు కార్యక్రమాలు కొనసాగను న్నాయి. జనవరి 2వ తేదీన కాచాపురం, నారాయ ణపురం గ్రామాల్లోని పంచాయతి భవనాలలో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఎంపీడీఓ మధుసూధనరెడ్డి ఆధ్వర్యంలో అదేవిధంగా ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు కగ్గల్ గ్రామ పంచాయతి చావిడిలో తహశీల్దారు పద్మనాభరావు నేతృత్వం లో. 3వ తేదీన 52బసాపురం ప్రాథమిక పాఠశాల (ఎస్సీ కాలని)లో ఉదయం 8.30 నుంచి మధ్యా హ్నం 1 గంట వరకు ఎంపీడీఓ మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దారు పద్మనాభరావు నేతృత్వం లో, ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు రాంపురం గ్రామ పంచాయతి భవ నంలో, 4వ తేదీన మాధవరం, ఎం.రాళ్ల గ్రామా ల్లోని పంచాయతి భవనంలో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎంపీడీఓ మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో, ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తహశీల్దారు పద్మనాభరావు ఆధ్వర్యంలో చెట్నేపల్లి గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దగ్గర, 5వ తేదీన మాలపల్లి, సొలహళ్లి గ్రామాల్లో పంచా యతి భవనంలో ఉదయం 8.30 నుంచి మధ్యా హ్నం 1 గంట వరకు ఎంపీడీఓ మధుసూధనరెడ్డి ఆధ్వర్యంలో, ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తహశీల్దారు పద్మనాభరావు ఆధ్వ ర్యంలో పరమాన్‌దొడ్డి, శింగరాజనహళ్లి గ్రామా ల్లోని పంచాయతి భవనం దగ్గర, 6వ తేదీన రచ్చుమర్రి గ్రామ పంచాయతి భవనంలో ఉద యం 8.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎంపీడీఓ మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో, ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తహశీ ల్దారు పద్మనాభరావు ఆధ్వర్యంలో వి.తిమ్మాపురం లోని ఆంజనేయస్వామి దేవాలయంల దగ్గర, 7వ తేదీన వగురూరు గ్రామ పంచాయతి భవనంలో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎంపీడీఓ మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో, ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వర కు తహశీల్దారు పద్మనాభరావు ఆధ్వర్యంలో వి.తి మ్మాపురంలోని ఆంజనేయస్వామి దేవాలయంల దగ్గర, 8వ తేదీన సూగూరు గ్రామంలో మారెమ్మ దేవాలయం దగ్గర ఉదయం 8.30 నుంచి మధ్యా హ్నం 1 గంట వరకు ఎంపీడీఓ మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో, ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తహశీల్దారు పద్మనాభరావు ఆధ్వ ర్యంలో బూదూరులో గ్రామచావిడి దగ్గర, 9వ తేదీన చిలకలడోణ గ్రామంలో ఈశ్వరస్వామి దేవా లయం దగ్గర ఉదయం 8.30 నుంచి సాయంత్రం వరకు, 10వ తేదీన కల్లుదేవకుంట గ్రామంలో గ్రామ పంచాయతి భవనంలో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1.00 వరకు, 11వ తేదీన మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1.00వరకు జన్మభూమి మాఊరు కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా ఆయా గ్రా మాల ప్రజలు కుటుంబ పరమైన,వ్యక్తిగతమైన, గ్రామానికి సంబంధించిన సమస్యలపై దరఖాసు ్తలు అధికారులకు అందజేసి పరిష్కరించుకోవచ్చు.

వాల్మీకి నాయకుడు లక్ష్మన్నకు అభిమానుల శుభాకాంక్షలు

మంత్రాలయం ప్రతినిధి జనవరి01(మనంన్యూస్): వాల్మీకి ఐక్యపోరాట కమిటి రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మన్నకు ఆయన అభిమానులు సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గతించిన 2017వ సంవత్సరానికి వీడ్కోలు పలికిన వాల్మీకులు 2018వ సంవత్సరానికి స్వాగతం పలుకుతూనే తమ అభిమాన నాయకుడు, వాల్మీకి ఐక్యపోరాట కమిటి రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మన్నకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన చేత కేక్‌కట్ చేయించారు. ఈ సందర్భంగా లక్ష్మన్న మాట్లాడుతూ వాల్మీకుల అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతూ వాల్మీకులను ఎస్సీ, ఎస్టీ జాబితాలో చేర్చినందుకు రాష్ట్ర వాల్మీకులంతా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అభినదిస్తూ రాష్ట్ర వాల్మీకుల తరుపున సీఎంకు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. అదే విధంగా వాల్మీకులంతా సంఘటితమై రాబోయే ఎన్ని కల్లో టీడీపీకి అండగా నిలబడి ఓటు వేసి, వేయించి చంద్రబాబును ముఖ్య మంత్రిని చేయాలని పులుపునిచ్చారు. కార్యక్రమంలో రవిచంద్ర, వన్నూరప్ప, వెంకటేష్, నాగిరెడ్డి, వరప్రసాదు, అడవి రఘు, హనుమంతు గాలినాగప్ప, గిడ్డయ్య, సూరి, భీముడు, రాగప్ప, ఆంజనేయులు ఆదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర ఆరంభం సందర్భంగా అభిమానుల మధ్య కేక్ కట్ చేస్తున్న వాల్మీకి ఐక్యపోరాట కమిటి రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మన్న

ఎంపీపీ రాజేశ్వరికి నూతనసంవత్సర శుభాకాంక్షలు

మంత్రాలయం ప్రతినిధి జనవరి01 (మనం న్యూస్): ఎంపీపీ రాజేశ్వరికి మంత్రాలయం మం డల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి మధుసూధ నరెడ్డి, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది సోమవారం 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఆమెను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎంపీపీ రాజేశ్వరి మాట్లాడుతూ మంత్రాలయం మండలాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. రాబోయే ఎంపీపీ ఎన్నికలనాటికి మండలం అభివృద్ధి పథంలో కొనసాగేలా చర్యలు చేపడదామని ఆమె పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మధుసూదన రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ భీంరెడ్డి, ఈఓపీఆర్డీ మల్లిఖార్జున, ఏపీఓ తిమ్మారెడ్డి, కార్యాలయ



సీనియర్ అసిస్టెంటు రాధ, సిబ్బంది ఆక్సీకాంతం, నాగరాజు, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



కౌతాళం జనవరి1 (మనం న్యూస్): కుటుంబ కలహాలతో వ్యక్తి ఒంటిపై నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కౌతాళం మండల పరిధిలోని ఎరిగేరి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన శరణబసప్ప కుమారుడు వీరేశప్ప(45) పూర్ణిమ దంపతులు, వీరి మధ్య తరచూ చిన్న చిన్న విషయాలకే ఘర్షణలు జరిగేవి. 2 రోజుల క్రితం భార్య పూర్ణిమను వంట చేయమని వీరేశప్ప కోరగా సకాలంలో భార్య స్పందించ కపోవడంతో క్షణికావేశానికి గురై వీరేశప్ప ఇంట్లోనే ఉన్న డీజిల్‌ను ఒంటిపై పోసుకొని నిప్పు అంటించుకున్నాడు. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో భర్తను కాపాడుకోబోయిన పూర్ణిమ సైతం గాయాలకు గురైంది. ఇరుగుపొరుగు వారు వచ్చి మంటలను ఆర్పారు. భార్య భర్తల ఇద్దరిని వైద్య సేవల నిమిత్తం ఆదోని ఆస్పత్రికి తరలించారు. వీరేశప్ప పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య సేవల నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో కోలుకోలేక వీరేశప్ప సోమవారం మృతిచెందాడు. ఈ మేరకు సోదరుడు అమరేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్రమణ్యంరెడ్డి విలేకరులకు తెలిపారు.

కౌతాళం తహశీల్దార్‌గా శ్రీనివాసరావు

కౌతాళం జనవరి1 (మనం న్యూస్): కౌతాళం మండల తహశీల్దా ర్‌గా శ్రీనివాసరావు సోమవారం పదవీబాధ్యతలు చేపట్టా రు. ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేస్తున్న శ్జేషావలి ఆగస్టు 30వ తేదిన పదవీ విరమణ పొందగా, ఇక్కడే



తహశీల్దార్‌గా శ్రీనివాసరావు

డిప్యూటి తహ శీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న మల్లి కార్జునస్వామి ఇంచార్జ్ తహ శీల్దార్‌గా కొనసాగుతున్నారు. సాధారణ బదిలీలలో భాగంగా ఆదోని మండలం నుండి శ్రీనివాసరావును జిల్లా అధికారులు కౌతాళంకు బదిలీ చేశారు. అయితే దాదాపు ఆయన 40 రోజుల అనంతరం నూతన సంవత్సరం దినం నాడు బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను త్వరితంగా పరిష్క రించడంతో పాటు 2వ తేది నుండి నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

డిప్యూటీ డీఈఓ శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యాయులు



మంత్రాలయం ప్రతినిధి జనవరి01(మనంన్యూస్): ఆదోని డిప్యూ టి డీఈఓ ఈరన్నకు మంత్రాలయం మండల ప్రభుత్వ ఉపాధ్యాయ బృందం సోమవారం మంత్రాలయం ఎమ్మార్సీ భవనంలో 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా డిప్యూటి డీఈఓ ఈరన్న ఏపీటీఎఫ్ డైరీని విడుదల చేశారు. ఈ సందర్భంగా డిప్యూటి డీఈఓ ఈరన్న మాట్లాడుతూ ఉపాధ్యాయులు కష్టపడుతూ విద్యార్థులను విద్యలో రాణించేలా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. విధుల్లో అలసత్వం లేకుండా నిర్ణీత సమయాలలోనే ఉపాధ్యాయులు తమతమ పాఠశాలల్లో ఉండాలని కోరారు. బడి బయట ఉన్న పిల్లలను వారివారి తల్లిదండ్రులను ఒప్పించి బడులలో చేరేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఆర్సీయమ్ పాఠశాల హెచ్ఎం రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

దేవనకొండ జనవరి 01, మనం న్యూస్ : నూతన సంవత్సర సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన దేవనకొండతో పాటు మండల పరిధిలోని తెర్నేకల్ పి.కోటకొండ కుంకనూరు నల్లచెలిమిల తదితర గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఆయా గ్రామాలకు చెందిన ఆయా పార్టీ నాయకులు వారి వారి అభిమాన నాయకులను పండ్లు పూలమాలతో శుభాకాంక్షలు తెలియజేశుకున్నారు. పిల్లలు కొత్త దుస్తులను ధరించి స్వీట్లను పంచుకున్నారు.స్థానిక మండల నాయకులు కర్నూలు ఆలూరు పత్తికొండ లద్దగిరి గ్రామాలలోని ఆయా నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసేందుకు భారీగా తరలి వెళ్లారు.



లాడింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షులు పులి ప్రకాష్‌రెడ్డి, యర్రగుడి వెంకటేశ్వర్ రెడ్డి, పారిశ్రామికవేత్త బయపురెడ్డి, కల్వటాల జగన్మోహన్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తపల్లెలో



నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న చిన్నారులు

కొత్తపల్లె, మండల పరిధిలోని గువ్వలకుంట్ల యస్ సి కాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రాధానోపాధ్యాయులు కె. లోకేంద్రనాథ్ మాట్లాడుతూ పిల్లలు చదువులోనే కాకుండా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని, ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆయన అన్నారు. పిల్లలు మంచి ప్రవర్తనను, తెలివితెటలను పెంపొందించుకోవాడానికి ప్రభుత్వపాఠశాలలు చాలా అనువైనవని. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత పదవులను పొందారని, త ల్లి, తండ్రులు పిల్లలను గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చెర్పించి వాటి బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం కెకును కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్ మోహన్ రెడ్డి, విద్యార్థులు, విద్యార్థుల తల్లి తండ్రులు, కాలని వాసులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్లలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కొలిమిగుండ్ల,స్థానిక కొలిమిగుండ్ల గ్రామంలోని స్థానిక యర్రబోతుల కార్యాలయం నందు బనగానపల్లి వైయస్సార్‌సిపి సీనియర్‌నాయకులు యర్రబోతుల వెంకటరెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం కోసం నియోజకవర్గంలోని గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొలిమిండ్ల గ్రామంలోని రహదారులన్ని మొత్తం జనాలతో కిలకిలలాడింది.

యువత సన్మార్గంలో నాడవాలి - పాస్టర్ బి.జె.సునీల్ కుమార్



నూతన సంవత్సర సందేశనిస్తున్న పాస్టర్ సునీల్ కుమార్

స్థానిక సియఐటౌన్ చర్చిలో సోమవారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో నూతన సంవత్సరాన్నీ పురస్కరించుకొని ఆరాధనాలు జరిపారు. ఈ ఆరాధనకు క్రైస్తవ సోదరా, సోదరీ మణులు భారీఎత్తున హాజరయ్యారు.ఈ నూతన సంవత్సర ఆరాధన సమావేశంలో పాస్టర్ బి.జె. సునీల్ కుమార్ మాట్లాడుతు మొదట అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి క్రైస్తవుడు దేవుని నుండి ఆశీర్వాదాలకొరకు ఎదురుచూస్తూ నూతన సంవత్సరలో 2018లోకి ప్రవేశించాలని పిలుపునిచ్చారు. మొదట ప్రతివ్యక్తి దేవున్ని ప్రేమించాలి,అలాగే నీపోరుగువాన్ని కూడా ప్రేమించాలి. పొరుగువాన్ని ప్రేమిస్తే,నష్టం ఉండదు.ఇబ్బందులురావు,హింసకు తావుండదు, బాధలు ఉండవని తెలిపారు. నూతన సంవత్సరం అంటే గ్రిగోరియన్ క్యాలెండర్ ప్రకారం యేసుక్రీస్తు డిసెంబర్ 25వ తేదిన బెత్లెహేము పట్టణంలో జన్మిస్తే అప్పటి రోజుల్లో ఎనిమిదవ దినమున క్రీస్తుప్రభువు వారికి యేసు అనే నామకరణం చేశారు,అందుకే ప్రపంచంలోని చాలాదేశాల్లో కొత్తసంవత్సరాన్ని చాలా గొప్పగా జరుపుకుంటారని తెలిపారు. ఏసుప్రభువు ఈభూమిమీద జీవించినా కాలమంతా బీదలను ప్రేమించి,వారిరోగాలను ముట్టి బాగుచేసాడని పరిశుద్ధ బైబిల్ చెబుతోందని తెలిపారు. యేసుక్రీస్తు చనిపోయే వరకు ప్రేమను పంచినా మహా గొప్పదేవుడాని తెలిపారు. ప్రపంచంలోకంటే యువత ఎక్కువగా భారత దేశంలో ఉన్నారని యువత చెడు మార్గాన్ని వదలి మంచిమార్గంలో నడిస్తే భారతదేశం అభివృద్ధిలో రాకెట్ లాగా శరవేగంగా దూసుకు పోతుందని బి.జె సునీల్ కుమార్ తెలిపారు.సియఐ చర్చ్ సెక్రెటరీ యస్.రవికుమార్ మాట్లాడుతు యువత తన మేధాశక్తిని దేశభవిష్యత్ కొరకు ఖర్చుపెడితేనే దేశం అభివృద్ధి బాటలో పాయనించి నూతన ఫలితాలను తెస్తుందని రవికుమార్ తెలిపారు. యువత పూర్తిగా చేడు అలవాట్లను వదలుకోవాలి. నూతన సంవత్సరమంటే,మనిషి నూతనమైన ఆలోచన విధానాన్ని,నూతనమైన జీవనశైలి,ఇరుగుపొరుగు వారిపట్ల ప్రేమ,ఆప్యాయత,కలిగిఉండలని తెలిపారు. దేశాభివృద్ధి ప్రతి ఒక్కరూ సహకరించి తన వంతు సహాయాన్ని,సహకారాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టేట్ కమిటీ సభ్యులు ట్రెజరర్ అమల్ రాజ్,నాగేంద్రం, రాజాప్రదీప్,దామోదరం యేసేపు,జయచంద్ర,సత్యానందం,లోకరాజ్,మైకేల్ విజయరాజ్,శ్రీలమైత్రీ ప్రసిడెంట్ నిర్మల సునీల్ కుమార్,జయమ్మ,యేసుపాదమ్మ,అరుణసుధాకర్, లిల్లీ విజయమ్మ, మరియు సంఘా సభ్యులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర గీతంను పాడుతున్నా చర్చ్ సభ్యులు

పాఠశాలల్లో లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

బేతంచెర్ల పట్టణంలోని పలు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల మెయిన్, హనుమాన్ నగర్ ప్రాథమిక,ఉన్నత పాఠశాల,శారద ఇంగ్లీష్ మీడియం స్కూల్, కాత్యాయని ఇంగ్లీష్ మీడియం స్కూల్ లతో పాటు పలు పాఠశాలల్లో విద్యార్థులతో పాటు అధ్యాపక బృందం కలిసి నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు.శారద స్కూల్ కరస్పాండెంట్ కనాల నాగ లక్ష్మీ దేవి, కాత్యాయని కరస్పాండెంట్ ఈ. సుశీలమ్మ ల ఆధ్వర్యంలోనిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువు ను కష్టంగా కాకుండ ఇష్టం గా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లి దండ్రులకు,దేశానికి మంచి పేరు తీసుకు రావాలి అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లెలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కొత్తపల్లె, స్థానిక మండల కేంద్రంలో ఉపాధి హామీ సిబ్బంధి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిడిఓ కమలాకర్ పాల్గొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉపాధి హామీ అధికారులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎంపిడిఓ కు ఉపాధి హామీ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు ఫల పుష్పాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో పి ఏ సి చైర్మన్ బుగ్గన

బేతంచెర్ల మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన వై యస్ ఆర్ సీపీ కార్యకర్తలకీ, మండల ప్రజలకు డోన్ యం యల్ ఏ, పి ఏ సి చైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. యం యల్ ఏ స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు యం యల్ ఏ కు పూలమాలలు, బొకేలతో వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పి ఏ సి చైర్మన్ కేకు కట్చేసి, కార్యకర్తలకు స్వీట్స్ పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

దోస్త్ మేరా దోస్త్.....!



పెద్దకడబూరు,జనవరి01 (మనంన్యూస్) :-స్నేహానికి కుల మతాలు అడ్డుకాదు.ఇది మనుషులకే కాదు జంతువులకు వర్తింస్తుం దడానికి పెద్దకడబూరులో రామాలయం వద్ద రెండు కుక్క పిల్లలు,కోతి పిల్ల దోస్త్ మేరా దోస్త్ అంటూ జాతివైరం మరిచి రోజు ఆటలాడుకుంటున్నాయి.ఈ దృశ్యం అటుగా వెళ్తున్న చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నది.

కాస్మోపాలిటన్ క్లబ్‌లో విభేదాలు లేవు

ఆలూరు ,జనవరి.01. మనంన్యూస్: ఆలూరు కాస్మోపాలిటన్ క్లబ్‌లో ఎలాంటి విభేదాలు లేవని కేవలం సమావేశం జరిగినప్పుడు సభ్యులు కొంత వాగ్వాదం చేసుకోవడం సహజమే అని క్లబ్ సీనియర్ నిర్వహకులు, సీనియర్ సిటిజన్‌లు దేవేంద్రప్ప, మాదన్న సార్‌లు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ క్లబ్‌లో 2017వ సంవత్సరం 31వ తేది సమావేశం నిర్వహించామని కాని అందులో కొందరు సభ్యులు క్లబ్ కు సంభందించి కొన్ని ప్రశ్నలు అడిగారని వాటికి క్లబ్ పాలకవర్గం సమాధానం ఇచ్చిందని అన్నారు. కావున అన్యధా భావించకుండా క్లబ్ లో మెంబర్లు అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరుకుంటూ చిన్నచిన్న సమస్యలను తెరపైకి తీసుకురావద్దని వాటి ని సమావేశంలో పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అలాగే ఆలూరు ప్రజలకు కాస్మోపాలిటన్ క్లబ్ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఆస్పరి మండల అభివృద్ధికి కృషి చేస్తా.. ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడు

ఆస్పరి, జనవరి,01. మనంన్యూస్: ఆస్పరి మండల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడు అన్నారు. సోమవారం నూతన సంవంత్సర వేడుకల్లో పాల్గొన్న ఆస్పరి నాయకులు బిల్లేకల్లు వెంకటేష్, కృష్ణయాదవ్, ఆత్మానందం, ఉరుకుందు, నర్సిరెడ్డి, ఎంపిటిసి ఉరుకుందు, రంగస్వామి, మల్లికార్జునరెడ్డి, శివకుమార్, సుదర్శన్, గోవిందు, మహానంది తదితర నాయకులు వీరభద్రగౌడుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఏడాది పలు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువేస్తామని జన్మభూమి మన ఊరు ద్వారా ప్రతి గ్రామంలో పెన్షన్‌లను పూర్తిగా అందిస్తామని అలాగే ఇళ్ల లేని వారికి గృహాలు మంజూరు చేయిస్తామని అన్నారు. గ్రామాల్లో మౌళిక వసతులు, తాగునీరు, సిసి రోడ్లు వేయుటకు ప్రణాళికలు సిద్దం చేస్తామని గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా ఆస్పరి మండలానికి తాగునీరు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజన్న, భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌కే రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు



ఎమ్మిగనూరు అర్బన్1(మనంన్యూస్): పట్టణంలోని తారకరామ రావు కూరగాయల మార్కెట్‌లో సోమవారం ఉదయం గత కొన్ని సంవత్సరాల నుంచి వుంటున్న కమిషన్ ఏజెంట్ రామకృష్ణకు యూనియన్ హమాలీలు, గుమస్తాలు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు పూలదండలు వేసి నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ ప్రెసిడెంట్ బి.ఉరుకుందు, రవి, గుమస్తాలు, మాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- ఆళ్లగడ్డలో ఎమ్మెల్సీ ప్రభాకర్ రెడ్డి స్వగృహములో
- పాల్గొన్న కార్యకర్తలు, అధికారులు



ఆళ్లగడ్డ, జనవరి 01, మనం న్యూస్ : పట్టణంలోని ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి గృహములో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి సోమవారం నాడు ఉదయం నుండే కార్యకర్తలు అభిమానులు అధికారులు ప్రజలు తండోపతండాలుగా చేరుకొని గంగుల ప్రభాకర్ రెడ్డి బిజేంద్రారెడ్డికి పూలమాలలు వేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు అంతకుముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ పలుచాని బాలి రెడ్డి . గంగుల సుభాష్ రెడ్డి . గంగుల బిజేంద్ర రెడ్డి. జిల్లా పరిషత్ కో-ఆప్షన్ నెంబర్ బాబులాలు,పాల్గొన్నారు,అభిమానులు ప్రత్యేకంగా తయారుచేసిన తెచ్చిననూతన సంవతరం కేక్కు కార్యకర్తలు అభిమానుల మధ్య ఆయన కేక్కు కట్ చేశారు .కార్యకర్తలు అభిమానులు తేచిననటువంటి గజమాలలతో సత్కరించారు ఈ సందర్భముగా ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలోని కార్యకర్తలు అభిమానులు ప్రజలు అధికారులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా వైయస్సార్సీ పార్టీ అధికారంలోకి వస్తుందని జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత అవుతాడని కార్యకర్తలు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నిసక్రమంగా జరుగుతాయని ప్రజలంతా జగన్ వైపే ఉన్నారని ఎన్నికలు ఎప్పుడొస్తాయా అని ఎదురుచూస్తున్నారని ఎందుకంటే చంద్రబాబు నాయుడు మోసంను ఎవరు నమ్మడం లేదని ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందనా కేవలం మాటలు తప్ప చేతుల్లో లేదని అభివృద్ధి అనేది ఎక్కడా జరగడంలేదని జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు గురించి ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని రాబోయే కాలం వైయస్సార్ పార్టీ దేనని. విజయం జగన్ వేంటె ఉన్నదని నియోజకవర్గంలోని అన్నీ పనులని ప్రభుత్వం వచ్చిన వెంటనే అభివృద్ధిలో ఎక్కడా రాజీ కాకుండా పనిచేస్తామని ఆయన తెలిపారు. జగన్మోహన్రెడ్డి ప్రజల కోసమే పాదయాత్ర చేస్తున్నాడని ప్రజల యోగక్షేమాలను కష్టసుఖాలను స్వయంగా తెలుసుకోవాలని ఉద్దేశంతోనే 13 జిల్లాలను కలుపుతూ పాదయాత్ర చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాదయాత్రలపై మింగుడుపడని లేదని కనుక ప్రజల చెంతకే జగన్ మోహన్రెడ్డి వెళుతున్నారని పార్టీ అధ్యక్షుడు ఎక్కడికెళ్లినా అపూర్వ స్వాగతం పలుకుతున్నారని వేలాది మంది ఆయన మాటలు వినడానికి వస్తున్నారని ఆయన తెలిపారు .ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం మాజీ మార్కెట్ చైర్మన్ పలుసానిబాలిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు రాబోయేది వైయస్సార్ పార్టీ అని కనుక ఎవరు కూడా ఆందోళన అవసరం లేదని కచ్చితంగా జగన్ ముఖ్యమంత్రి కావాలని సంవత్సరం ఓపిక పట్టాలని ఆయన తెలిపారు జిల్లా పరిషత్ కో-ఆప్షన్ మెంబర్ బాబూలాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరికో శుభాకాంక్షలు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రకు రోజురోజుకూ స్పందన పెరుగుతూ ఉందని అధికారంలోకి వచ్చేది వైయస్సార్సీ పార్టీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర ప్రజల సమస్యలన్నీ తీరుతాయని ఆయన అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి గంగుల బిజేంద్రా రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు శ్రీ కార్యక్రమంలో నరసింహారెడ్డి సింగం భరత్ రెడ్డి బాచపురం రాఘవేంద్రరెడ్డి గూండా మణి సుధాకర్ రెడ్డి బాల ఈశ్వర్ రెడ్డి అన్ని మండలాల వైయస్ఆర్ సీపీ కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరి చెయ్యకుంటే వెలి వేస్తారా

రుద్రవరం, జనవరి 01, మనం న్యూస్ : కర్నూలు జిల్లా రుద్రవరం మండల పరిధిలోని నక్కల దీన్నే గ్రామంలో ఎట్టి పని చేయలేదన్న నెపంతో మంచినీటి సరఫరాతోపాటు నిత్యవసర సరుకులు ఇవ్వకుండా చేసిన సంఘటనలపై గ్రామంలో ప్రజాసంఘాల నాయకులు ఆంధ్ర ప్రదేశ్ దళిత సమాఖ్య జిల్లా కార్యదర్శి నరసింహుడు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామాంజనేయులు, సీపీఐ నాయకులు భాస్కర్, హుస్సేన్ గుర్రప్ప, నరసింహులు, మాల మహానాడు నాయకుడు చంటి ఓబయ్య లు నక్కల దీన్నే గ్రామాన్ని సందర్శించి గ్రామ బహిష్కరణ కు గురైన దళితులతో చర్చించారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ నక్కల దీన్నే గ్రామం మండలంలోని మారుమూల ప్రాంతం అని గతంలో కూడా దళితుల పొలాలకు నీళ్లు ఇచ్చే విషయంలో గొడవలు జరిగాయని వాటిని మనసులో పెట్టుకొని ఎట్టి అనే సాకుతో నడుస్తున్న పై కక్ష



సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. జరిగిన సంఘటనపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయాలని దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అగ్రకులాల వారు మంచి నీటి పైపులను ధ్వంసం చేయ డంతో త్రాగడానికి నీరు లేక దళిత కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే మంచినీటి సౌకర్యం కల్పించాలని, దుకాణాలలో నిత్యావసర సరుకులు మరియు వురి సేవలను నిలిపివేయాలని గ్రామ పెద్దల పేరుతో హుకుం



జారీ చేయడం సిగ్గుచేటని విమర్శించారు. వెట్టి చెయ్యకుంటే ఇంత దారుణాలకు ఒడి కట్టడం సరికాదన్నారు. నక్కల దీన్నే గ్రామాన్ని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ రామంతా ప్రకటించాలని పౌరహక్కుల సభలను నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పించవలసిన బాధ్యత అధికారులకు ఉందని అన్నారు. ఈ సంఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకొని నిందితులను కఠినంగా శిక్షించి దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

మోటారు సైకిల్ ఢీ మహిళ మృతి

- మోటారు సైకిలిస్టులకు తీవ్రగాయాలు



మృతి చెందిన మహిళ కమలమ్మ

మంత్రాలయం, జనవరి 01 (మనం న్యూస్):మంత్రాలయం సమీపంలోని అగ్రిగోల్డు ప్లాట్ల సమీపంలో మోటారు సైకిల్ ఢీకొట్టగా మహిళ మృతి చెందింది. వివరాలలోకి వెళ్లితే మంత్రాలయం గ్రామానికి చెందిన మంగలి కమలమ్మ(58) అను మహిళ సోమవారం చీకటి పడుతుండగా పొలం నుంచి ఇంటికి వెళ్లాలని అగ్రిగోల్డు ప్లాట్ల సమీపంలో మంత్రాలయంకు వెళ్లే 167 రోడ్డుపైకి చేరింది. మంత్రాలయంకు వస్తున్న ఆటోను అపాలని కమలమ్మ రోడ్డును దాటేందుకు ముందుకు వచ్చింది. అయితే అదే సమయంలో మంత్రాలయంకు వస్తున్న ప్లాటినా మోటారు సైకిల్ కమలమ్మను వేగంగా ఢీ కొట్టింది. దీంతో కమలమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. మోటారు సైకిల్ ఉన్న 20 నుంచి 25 సంవత్సరాల యువకులు వినోద్, రాములకు తీవ్రగాయాలైనాయి. వీరిని 108 వాహనంలో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో రాము పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం తెలుసుకొన్న మంత్రాలయం సీఐ రాము, ఎస్సై శ్రీనివాసనాయక్లు సంఘటనా స్థలానికి చేరుకొని విషయాలు సేకరించారు. ఇంకా పూర్తి సమాచారం అందాల్సిఉంది.

నేడు బూడిదపాడులో జన్మభూమి

గూడూరు, జనవరి 01,మనం న్యూస్: మండలంలోని బూడిదపాడు గ్రామంలో నేడు జన్మభూమి- మావూరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జీల ఎంపీడీవో నాగేశ్వరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ చేపడుతున్న జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ప్రజల సమస్యలు, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగాలని వారన్నారు. పలు సమస్యలపై దరఖాస్తు చేసుకునే అర్జీదారులు ఆధార్ కార్డు తప్పక జతపరచాలని ఫిర్యాదు దారులకు సూచించారు. జన్మభూమి కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డు, ఫెంచన్ కొరకు దరఖాస్తు, గ్రామ పంచాయతీలో నెలకొన్న పలు సమస్యలు వేదిక ధృష్టికి తీసువస్తే వాటికి వెంటనే పరిస్కారానికి కృషి చేస్తామని వారు చేప్పారు. అదికారులు గ్రామంలో జరిగిన అబివృద్ధి, ప్రభుత్వం నిధులకు సంబంధించిన ఖర్చు వ్యయంపై నివేదికను కార్యక్రమంలో సిద్ధంగా ఉంచాలని అదికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ చంద్రశేఖర రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పరమేశ్వరెడ్డి తధితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులు ఒకే తాటి పైకి రావాలి



బేతంచెర్ల, జనవరి 01,మనం న్యూస్ : భవన నిర్మాణ కార్మికులు ఒకే తాటి పైకి వచ్చి పోరాడాలని సి పి యం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ,డివిజన్ కార్యదర్శి ఎల్లయ్య అన్నారు సోమవారం మండలంలోని రంగాపురం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమం మహబూబ్ బాషా అధ్యక్షతన ర్యాలీ గా వచ్చి సంఘము నాయకులు రహంతుల్లా సి ఐ టి యూ జెండాను ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్మిక సంక్షేమ బోర్డ్ లోని 1200 కోట్లు చంద్రన్న భీమాకి మళ్లించడం, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వడంలో జాప్యం చేయడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టి ఆర్. ఈశ్వరయ్య, వై. బి. వెంకటేశ్వర్లు, రాముడు, బాలయ్య, వేణుగోపాల్, మధు శేఖర్, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 2)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధు మిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ట 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

విషాదం మిగిల్చిన విహార యాత్ర

-రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

-మయపాశాలుగా ఆగిఉన్న యంత్రాలు





శిరివెళ్ల, జనవరి 01, మనం న్యూస్ : ఆలయ దర్శనార్థం నిమిత్తం విహార యాత్రకు వెళ్లిన సంఘటన విషాదంగా ముగిసింది. కొత్త కారులో నిర్వహించిన తీర్థయాత్ర ఆగి ఉన్న జేసీబీ ని డీకొట్టింది. ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే తుదిశ్వాస వదలగా మరొకరికి కాళ్లు తెగిపడిన విషాద ఘటన శిరివెళ్ల మెట్ట సమీపంలోని 40 వ జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకున్నది. తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా మదురాపుర్ కు చెందిన నందు (24), ప్రవీణ్ కుమార్ (28), చంద్రమోహన్ గౌడ్, నాగార్జున రెడ్డి, బి.ప్రవీణ కుమార్ లు తిరుపతిలో దర్శనం చేసుకొని మహానందికి బయలుదేరారు. మార్గ మధ్యలో శిరవెళ్ల మెట్ట 40 వ జాతీయ రహదారిపై ఆగిఉన్న జేసీబీ యంత్రాన్ని డీకొట్టారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ నందు, వి.ప్రవీణ్ కుమార్ అక్కడికక్కడే మృతిచెందగా చంద్రమోహన్ గౌడ్, బి.ప్రవీణ్ కుమార్‌లకు రెండు కాళ్లు విరగగా నాగార్జున రెడ్డి స్వల్పగాయాలతో ప్రమాదం నుండి బయటపడినట్లు ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. సీఐ యుగంధర్ బాబు, ఎస్ఐ సుధాకర్ రెడ్డి, ఏఎస్ఐ మౌళిబాష క్షతగాత్రులను, మృతదేహాలను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇరిగెల ఇంటిలో నూతన సంవత్సర వేడుకలు



ఆళ్లగడ్డ, జనవరి 01, మనం న్యూస్ : గతంలోని టీడీపీ సీనియర్ నాయకుడుఇరిగెల రామ పుల్లారెడ్డి ఇంటిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు తదితరులు తరలివచ్చి ఇరిగెలసోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు కార్యకర్తలు తమ అభిమాన నాయకులైన సిరిగల బ్రదర్స్కు పూలమాలలు స్వీట్లు గజమాలలతోసత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈ సందర్భముగా రామ పుల్లారెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరానికి అందరం స్వాగతం పలకాలని రావు 2018 సంవత్సరం అంతా మంచి జరుగుతుందని చంద్రబాబు నాయుడు ప్రజలకోసం మంచి కార్యక్రమాలు చేపడుతున్నారు కనుక తామంతా అధినేత చంద్రబాబు నాయుడు అడుగుజాడలు నడుస్తామని టిడిపి పార్టీకి అండగా ఉంటామని అలాగే పార్టీ కూడా విశ్వంజీ విస్మరించరాదని పార్టీ ఎన్నో సేవలు చేసిన వారిని గుర్తుపెట్టుకోవాలని కార్యకర్తలకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు రాబోయే ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధిస్తుందని తనకు ఇప్పటి నుండే కలిసికట్టుగా పార్టీ విజయానికి చంద్రబాబు నాయుడు మరోమారు ముఖ్యమంత్రి కావడానికి దోహదపడే విధంగా తీసుకోవాలని దానికి పార్టీ అధినేత ముందు ఆయన సూచించారు ఈ సందర్భముగా చుట్టుపక్కల ప్రాంతాల నుండి తరలివచ్చిన కార్యకర్తలు అభిమానులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇరిగల రామచంద్రారెడ్డి ఇరిగెల నారాయణరెడ్డి ఇరిగెల సూర్య నారాయణ రెడ్డి ఇరిగెల ప్రతాపరెడ్డి జడ్పిటిసి చాంద్బాషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి.. మన ఊరు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

-జడ్పీటిసి మీనాక్షినాయుడు



చిప్పగిరి,జనవరి.01. మనంన్యూస్: చిప్పగిరి మండలంలో నేటి నుండి జరగనున్న జన్మభూమి.. మన ఊరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల టిడిపి నాయకులు జడ్పీటిసి మీనాక్షినాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి ..మన ఊరు కార్యక్రమంలో గ్రామంలో ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి పరిష్కారం చూపడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిదులు అందరూ పాల్గొంటారని ముఖ్యంగా గ్రామ ప్రజల తమ సమస్యలను తమ గ్రామంలోనే అధికారులకు విన్నవించుకోవచ్చని అన్నారు. అలాగే పెన్సన్, గృహాలు లేని వారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే వాటికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిష్కారం చూపుతారని అన్నారు. అలాగే మండలంలో ఉన్న టిడిపి నాయకులుకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జన్మభూమిని విజయవంతం చేయాలి

నేటి నుంచి శ్రీశైలం మండలంలో జన్మభూమి-మా ఊరు



శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 01, మనం న్యూస్: మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీశైలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి, జన్మభూమి నోడల్ ఆఫీసర్ కే.రామశేషు అన్ని శాఖల అధికారులకు సూచించారు. శ్రీశైలం మండలంలో నేటి నుంచి జన్మభూమి- మ్రా ఊరు కార్యక్రమంపై అన్ని శాఖల అధికారులతో ఐటీడీఏ పీవో కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. అనంతరం పీవో మాట్లాడుతూ నేటి నుంచి 11వ తేది వరకు జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ఉంటుందని, 2న శ్రీశైలంలో మేకలబండ వద్ద ఎంపీపీ పాఠశాల వ్ద్ద, 4న లింగాలగట్టు గ్రామంలో కమ్యునిటీ హాల్ పెద్దబ్రిడ్జి వద్ద, 6న లేబర్‌కాలనీ ప్రాథమిక పాఠశాల సున్నిపెంటలో, 8న హఠకేశ్వరం వద్దగల చెంచుగూడెం నందు సాయంత్రం ఎస్టీ కళాశాల ఆవ్రరణంలో సభలు ఉంటాయని తెలిపారు. కావున మండల ప్రజలు ఈ సదవాకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను జన్మభూమి కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో నూతన రేషన్‌కార్డులను, ఫించన్లను పంపిణీ చేసామని తెలిపారు. మండల ప్రజలు ఈ జన్మభూమిలో ఎటువ ంటి ధరఖాస్తులైన్న సమర్పించవచ్చునని పెర్కొన్నారు. ఈ సమీక్షలో మండల తహశిల్దార్ కెవి.శ్రీనివాసులు, డిప్యూటీ తహశిల్దార్ బి.రాజేంద్రసింగ్, రెవెన్యూ, ఐసీడీఎస్, ఐకేపీ, వైద్యఆరోగ్య శాఖ, విద్యుత్, పారిశుద్ర్యం, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

మండల పరిషత్ అభివృద్ధి అధికారి అమృత్‌రాజ్

తుగ్గలి, జనవరి1 (మనం న్యూస్): నేటి నుండి చేపట్టే 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అమృత్‌రాజ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామల ప్రగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగగానే ఈనెల2న ఎద్దులదొడ్డి, పెండెకల్. 3న ముక్కెళ్ల, మారెళ్ల. 4న రాంకొండ, రాంపల్లి. 5న నునుసుర్లాళ్ళ, బొందిమడుగుల. 6న పగిడిరాయి, కడమకుంట్ల. 7న జొన్నగిరి, రాంపురం. 8న శభాష్ పురం, చెన్నంపల్లి. 9న ఉప్పర్లపల్లి, జి. ఎర్రగుడి. 10న గిరిగెట్ల, రాతన. 11న తుగ్గలి. రోజు రెండు గ్రామ పంచాయితీలు చొప్పున అధికారులు రెండు టీమ్‌లుగా ఏర్పడి ఆయా గ్రామ పంచాయితీలలో ఉదయం 9;00నుండి 1;00 వరకు ఒక 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని 19 గ్రామ పంచాయితీల్లో 10 రోజుల పాటు వరుసగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలస్థాయి ప్రత్యేక ఆధికారితో పాటు అన్ని శాఖల మండస్థాయి అధికారులు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు హాజర వుతారన్నారు. త ద్వారా ఆయా గ్రామాల ప్రజలు వారి గ్రామాలలో నిర్వహించే జన్మ భూమి మాఊరు కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.



మండల పరిషత్ అభివృద్ధి అధికారి అమృత్‌రాజ్

యువసంకల్పం ఆధ్వర్యంలో సీజనల్ హాస్టల్ ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న యువసంకల్పం అధ్యక్షులు

కోసిగి, జనవరి 01(మనం న్యూస్) : కోసిగి మండల పరిధిలోని చిర్తనకల్ గ్రామంలో సోమవారం యువసంకల్పం ఆధ్వర్యంలో సీజనల్ హాస్టల్ ను ప్రారంభించారు. ప్రభుత్వం మంజూరు చేసిన హాస్టల్ ను యువసంకల్పం అధ్యక్షులు బి.వీరేష్, చిర్తనకల్ ఉప సర్పంచ్ రామిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రాంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘ్ అధ్యక్షులు వీరేష్ మాట్లాడు తూ తల్లిదండ్రులతో పాటు వలసలు వెళుతున్న విద్యార్థులను స్థానికంగా ఉండి చదువుకోవాలనే ఉద్దేశ్యంతో సీజనల్ హాస్టల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వలస వెళ్లిన తల్లిదండ్రుల విద్యార్థులు సీజనల్ హాస్టల్ ను ఉపయోగించు కోవాలని వారు కోరారు. డ్రాపౌట్స్ విద్యార్థులను తగించేందుకు సీజనల్ హాస్టల్ ఉపయోగ పడుతుందని వారు తెలియజేశారు.కార్యక్రమంలో ఇంఛార్జి హెచ్ఎం వీరభద్ర యువ సంకల్పం సభ్యులు హనుమేష్ , నాగరాజు , అంజి , మధు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ

దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

నంద్యాల (క్రైం), జనవరి 01, మనం న్యూస్ : అర్ధ రాత్రి చలికి ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు జెనిటర్స్‌జెడ్జెస్ స్వచ్ఛంద సంస్థ వారు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.అర్ధ రాత్రి చలికి ఇబ్బందులు పడుతున్నా 100 మందికి పైగా పేద ప్రజల దుప్పట్లు ఎక్సైజ్ సిఐ యం.జయ రామునాయుడు పంపిణీ చేశారు. పట్టణం లోనిరైల్వే స్టేషన్,పెద్ద ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండు,అంజనేయ స్వామి గుడిలో,పెద్ద చర్చ ప్రాంతాల్లో పేదలకు పంపిణీ జరిగినది.ఈ కార్యక్రమంలో డి.రాజేష్ బాబు,డి.హుశేని వలి,డి.బాబు రావు,డి.రాజేష్ బాబు,జే.రంగవర్మ,జెనిటర్స్‌జెడ్జెస్ స్వచ్ఛంద సంస్థయం. జాన్,యస్. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.




సున్నిపెంటలో ఘనంగా న్యూఇయర్ వేడుకలు



మార్కెట్ వద్ద నూతనసంవత్సర కేక్‌ను కట్‌చేస్తున్న ఎస్ఐ ఓబులేసు

శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 01, మనం న్యూస్ : నూతన సంవత్సర వేడుకలను సున్నిపెంటలో స్థానిక ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. అర్ధరాత్రి నుంచి యువకులు ఉత్సాహంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకులు కట్‌చేసి మిత్రులకు, బంధువులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాలనీలోని దేవాలయాలలో, పలు చర్చిలలో అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, నూతన సంవత్సర కేక్‌లను కట్‌చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం ఉదయం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టర్ హెచ్.ఓబులేసు, ఐటీడీఏ కార్యాలయంలో పీవో కే.రామశేషు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కేవీ.శ్రీనివాసులు, ఏఎంవో కార్యాలయంలో ఏఎంవో ఇ.ఉసేన ప్పు ప్పకు సిబ్బంది, మిత్రులు పూలప్పు గాలలు, బొకేలతో, స్వీట్స్, పండ్లు అందించి నూతన సంప్పు త్సర శుభాకాంక్షలు తెలపారు. అలాగే పలువురు రాజకీయ నాయకులకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, స్థానికులు నూతన సంప్పు త్సర శుభాకాంక్షలు తెలిపారు. కాగా అర్ధరాత్రి వేడుకలలో ఎటువ్పు ంటి ఘటనలు చోటుచేసుకోకుండాటూటౌన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ హెచ్.ఓబులేసు సిబ్బందితో భద్రతాచర్యలు చేపట్టారు. అలాగే ఉదయం కాలనీలోని సాయిబాబా, వెంకటేశ్వరస్వామి, రాయాలయం తదితర పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.



ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పగిడాల, డిసెంబర్ 31, మనం న్యూస్ : పగిడాల మండల పరిధిలోని నెహ్రూనగర్, ఆల్లపాడు, ముర్వకొండ, కొత్త ముచ్చుమర్రి ,పాతముచ్చుమర్రి,పడమర వనములపాడు,అంజనేయనగర్, బీరవోలు, సంకిరేణిపల్లె, పగిడాల, లక్ష్మాపురం, తూర్పు,పడమర ప్రతాకోట, ఎన్, ఎమ్,ఘణపురం గ్రామాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.గ్రామీణ యువత కేరింతలా మధ్య,ఆనంద ఉత్సాహలతో కేకులు కట్ చేసిఆనందని పంచుకున్నారు.ఒక్కరికీ ఒక్కరూ నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలుపుకున్నారు.

నేటి గ్రామ సభలలో మార్పులు

మహానంది, జనవరి 01, మనంన్యూస్ : నేటినుండిజరిగే గ్రామ సభలలో మార్పులు చేసినట్లు మండల అబివృద్ధి అధికారి నరసింహులు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన జన్మ భూమి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.నేడు సీతారామాపురం, నందిపల్లి, 3న తమడపల్లి, 4న బొల్లవరం,5నగోపవరం,6న బుక్కాపురం,7న మసీదుపురం,8న అబ్బీపురం,9న గాజులపల్లి,10నమహానంది, 11న తిమ్మాపురం గ్రామాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజలు వారి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

కురువసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

పెద్దకడబూరు,జనవరి01(మనంన్యూస్: కర్నూలు జిల్లా కురువసంఘం 2018 క్యాలెండర్‌ను స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ రఘురాముడు సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కురువలు 6లక్షల దాకా ఉన్నారని వారందరిని ఎస్టీలుగా గుర్తించాలన్నారు.కురువలకు ప్రత్యేక బడ్జెట్‌ను ఏర్పాటు చేసి అన్ని విధాల అభివృద్ధికి తోడ్పాటునందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కురువలకు 70 శాతం రాయితీలో గొర్రెలను పంపిణీ చేస్తున్నారని మన రాష్ట్రంలో కూడ అక్కడి మాదిరిగానే రాయితీ కల్పించాలన్నారు.కురువలు రాజకీయ శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కురువసంఘం నాయకులు జాలవాడి ఎంపీటీసీ రామన్న ,నాగరాజు,భీరప్ప,ఆంజనేయులు,హనుమంతు,వీరనాగప్ప,చంద్రశేఖర్,లక్ష్మన్న,శీను తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా కబడ్డీ పోటీలు



కబడ్డీ ఆడుతున్న దృశ్యం

ఎద్దకడబూరు,జనవరి01(మనంన్యూస్):- నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డివిజన్‌స్థాయి కబడ్డీ పోటీలు సోమవారం హోరాహోరీగా సాగాయి.దయం జరిగిన పోటీలో నాగులాపురం జట్టు 23-19 పాయింట్ల తేడాతో ఆదోని ఎంఏబీ జట్టుపై,ఆ తరువాత పోటీలో ఫ్రెండ్స్‌యూత్ జట్టు 20-19 పాయింట్ల తేడాతో డేంజర్ డెవిల్స్ జట్టును ఓడించింది.టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్టుకు మండల ఎంపీపీ రఘురాముడు రూ10,116లను,రన్నర్ జట్టుకు రామాంజినేయులు రూ5,116లను అందజేయనున్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- పండగ వాతావరణం మధ్య కార్యకర్తల కోలాహలం
- నాయకుల ఇళ్ల వద్ద నూతన సంవత్సర సంబరాలు
- శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన వేలాదిమంది కార్యకర్తలు

బనగానపల్లె, జనవరి 01, మనం న్యూస్ : నూతన సంవత్సరం 2018 రాకను పురస్కరించుకొని బనగానపల్లె పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆయన సోదరులు బీసీ రాజారెడ్డి, బిసి బాల తిమ్మారెడ్డి ఇళ్ళ వద్ద పండగ వాతావరణం నెలకొని ఉంది. ఉదయం ఏడు గంటల మొదలు బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చి తమ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వివిధ వాహనాల్లో కొందరు, బస్సుల ద్వారా, మరికొందరు మోటారు సైకిళ్ల ద్వారా ఇంకొందరు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో నాయకుల ఇళ్ళ వద్ద పండుగ వాతావరణం నెలకొన్నట్లు అయింది. ముఖ్యంగా ఎమ్మెల్యే బి.జనార్ధన్ రెడ్డిని కలిసేందుకు వచ్చిన కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు మునుపెన్నడూ లేనివిధంగా వారు వచ్చి శుభాకాంక్షలు తెలపడం విశేషం. కొందరు కార్యకర్తలు తన అభిమానాన్ని చాటుకునేందుకు పూల దండలు, బొకేలు, వివిధ రకాల పళ్ళతో వచ్చి కరచాలనం చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మరికొందరు గజ మాలలను తయారు చేయించి ప్రత్యేకంగా వాహనాలపై అమర్చి వారికి సమర్పించారు. మరికొందరు అభిమానులు తమ అభిమానాన్ని చాటుకునే విధంగా వివిధ రకాల వాయిద్యాల నడుమ నృత్యాలతో వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఎలాంటి ఒత్తిడి కలుగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో ప్రశాంతంగా తమ నాయకులను కలుసుకునేందుకు వీలు కలిగించారు. వచ్చినవారందరికీ స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆయన సోదరులను కలిసేందుకు వచ్చిన కార్యకర్తలకు అభిమానులకు ఒక్కొక్కరికి ఒక మొక్క చొప్పున ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పంపిణీ చేశారు. ఇందుకోసమే ప్రత్యేకంగా వివిధ జాతులకు చెందిన వేలాది మొక్కలను తెప్పించి ఆమె పంపిణీ చేశారు. మొత్తంమీద నాయకుల ఇళ్ళ వద్దకు వచ్చిన కార్యకర్తలతో గ్రామం జనసందోహం మధ్య కిటకిటలాడింది. ఈ సందర్భంగా స్వీట్లు పూల దండల వ్యాపారులకు డబ్బే డబ్బు గా వ్యాపారాలు జరిగినట్లు పలువురు పేర్కొన్నారు. మరెన్నడూ లేనివిధంగా ఎమ్మెల్యే బిసిజనార్ధన్ రెడ్డిని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వేలాదిగా తరలి వచ్చినట్లు పలువురు పేర్కొన్నారు. ఏదిఏమైనా 2018 నూతన సంవత్సరము పురస్కరించుకొని ఆయా గ్రామాల నుండి ప్రజలు తరలిరావడం జరిగింది. బనగానపల్లెలో, నాయకుల ఇళ్ళ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు భద్రతా చర్యలు చేపట్టడం జరిగింది. అలాగే గ్రామాల్లోని ప్రజలు మహిళలు పెద్దఎత్తున నూతన సంవత్సర సందర్భంగా ఆయా దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాదైనా ప్రజలకు ఎలాంటి కష్టాలు కలుగకుండా కాపాడాలని దేవుళ్లను వేడుకున్నట్లు పలువురు తెలిపారు.








భూమా అఖిల ప్రియ ఇంటిదగ్గర కోలాహలం

- ఆళ్లగడ్డలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న మంత్రి భూమా అఖిల ప్రియ

ఆళ్లగడ్డ, జనవరి 01,మనం న్యూస్ : నూతన సంవత్సరం రాకను పురస్కరించుకొని పట్టణంలోని మంత్రి గృహంలో పండుగ వటాతావరణం నెలకొని ఉందికు. ఉదయం 6 గంటలనుండి నియోజకవర్గంలోని చుట్టుపక్కల ప్రాంతాలనుండి వేలాదిగా తరలివచ్చి మంత్రి భూమా అఖిల ప్రియకు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ వాహనాల్లో తరలివచ్చిన కార్యకర్తలు అభిమానులు అధికారులు అనధికారులు పూలమాలలతో షాలువలతో గజమాలలతో స్వీట్లతో తరలివచ్చే తమ అభిమానాన్ని చాటుకున్నారు .గజమాలతో. సత్కరించారు .ఈ సందర్భంగా మంత్రి భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ 2017 సంవత్సరం అన్ని రకాలుగా సాగిందని 2018 సంవత్సరం అంతా మంచి జరగాలని ప్రజలందరు సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమమే పరమావధిగా ఉన్నారని అలాగే తాము కూడా నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి బాటలో పయనించే దిశగా చేస్తున్నామని ఎక్కడా రాజ పడే ప్రసక్తే లేదని ఈ సంవత్సరం అన్ని కార్యక్రమాలు ఉంటాయని జన్మభూమి కార్యక్రమం వివిధ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఉంటాయని వీటికోసం అన్ని విధాలా మీ



అందరి కోసం కష్ట సుఖాలో పాలుపంచుకుంటానని మంత్రి అఖిలప్రియ తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమం కోసమే పాటు పడుతున్నారని అభివృద్ధే ధ్యేయంగా నిత్యం ప్రజల ఆశయాలకు కోసమే కష్టించే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నారని రాబోయే ఎన్నికల్లో కూడా టీడీపీ ఘన విజయం సాధిస్తుందని కనుక సంక్షేమమే దెయ్యంగా టిడిపి ప్రభుత్వం పనిచేస్తోందని ప్రజల కోసం మేమంతా ఉన్నామని మంత్రి భూమా అఖిల ప్రియ పేర్కొన్నారు . కార్యకర్తలు తెచ్చిన కేక్ కట్చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మెన్ సుబ్బిరామిరెడ్డి టిడిపి మండల కన్వీనర్ బాఛా పురం శేఖర్ రెడ్డి పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ మహేశ్వర రెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్ని మండలాల కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.25వేలు విరాళం


కౌతాళం, జనవరి1 (మనం న్యూస్): ఆలయంలో నిర్వహిస్తున్న శాశ్వత నిత్య అన్నదాన పధకానికి భక్తుడు విరాళం ఇచ్చాడు. ఆదోనికి చెందిన నర్సప్ప కుటుంబ సభ్యులు అన్నదానానికి తమ వంతుగా రూ.25వేల విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు మల్లికార్జున, వెంకటేశ్వరరావులకు అంద జేశారు. దాతలకు అధికారులు స్వామి ప్రసాదాన్ని అందించారు. ఆలయ అభివృద్ధికి దాతలు విరివిగా విరాళాలు ఇవ్వాలని అధికారులు కోరారు.



పూజలందుకుంటున్న స్వామి



అన్నదానానికి విరాళం ఇస్తున్న భక్తులు



నూతన సంవత్సర వేడుకలను నిర్వహించిన వైకుంఠం

ఆలూరు, జనవరి,01. మనం న్యూస్: ఆలూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయ కులు,కార్యకర్తల సమక్షంలో 2018 నూతన సంవంత్సర వేడుకలను ఆలూరు టిడిపి మాజీ ఇంచార్జి వైకుంఠం మల్లికార్జున, మాజీ ఎంఎల్సి మసాల పద్మజలు జరుపుకు న్నారు. ఈ సంద ర్భంగా సోమవారం ఆలూరులో తమ నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో వారు కేక్ కట్ చేసి నాయకు లకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం వైకుంఠం మల్లికార్జున మాట్లాడుతూ ప్రజా అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అలాగే హంద్రీనీవా ద్వారా ఏబిసి కెనాల్కు నీరందించుటకు ముఖ్యమంత్రి అధికారు లను ఆదేశించారని వేదావతి, నగరడోణ రిజర్వా యరులను ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం త్వరలో వాటికి శ్రీకారం చుట్టనున్నారని అన్నారు. ఆలూరు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు స్వర్గీయ వైకుంఠం శ్రీరాములు సేవలను ఆదరిం చి నూతన సంవత్సర వేడుకలకు ఇంతద పెద్ద ఎత్తున కార్యకర్తలు వచ్చి శుభాకాంక్షలు చెప్పడం నన్ను ఉద్వేగానికి లోను చేసిందని నాన్న శ్రీరా ములు ఆశయాలను కొనసాగించి కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఎంఎల్సి కె.ఈ ప్రభాకర్ సహకారంతో ఆలూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మసాల గోపి, దేవేంద్రప్ప, రేగుల చంద్రకళ, రవీంద్ర, మనేకుర్తి రాజశేఖర్, భీమలింగప్పచౌదరి, కంకర శ్రీనివాస చౌదరి,ఈరప్ప, అనిల్, నేమ కల్లప్ప, ప్రకాష్, మసూద్, మనోహర్, వెంకట రామప్ప, యంకప్ప, వెంకటేష్, శీనప్ప, ప్రవీన్ కుమార్, మల్లయ్య, గోవిందు, గోపాల్ పాల్గొన్నారు.




అంబరాన్నంటిన సంబరాలు

- ఎంపీపీ అధ్యక్షతన కేక్ కట్ చేసి కొత్త సంవత్సరం వేడుకలు నిర్వహణ

కొసిగి, జనవరి 01 (మనం న్యూస్) : 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒకరినొకరు శుభాకాంక్షలు జరుపు కోవడంతో కోసిగి మండలంలో నూతన సంవత్సర వేడుకల సంబ రాలు అంబరాన్ని అంటాయి. సోమవారం మండ ల కేంద్రమైన కోసిగిలోని ఎంపీడీఓ కార్యాల యంలో ఎంపీడీఓ వరలక్ష్మి, ఈఓపీఆర్డీ అయ్యన్న ల ఆధ్వర్యంలో ఎంపీపీ భీమక్క, జడ్పీటీసీ మంగ మ్మలు కేక్ కట్ చేసి సంబరాలను ఆరంబించారు. వేడుకల్లో భాగంగా అధికారులు ఎంపీపీ, జడ్పీ టీసీ లకు పూల మాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరికొకరు కేక్ తినిపిస్తూ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఉన్న యస్ ఐ అశోక్ కుమార్ ను కోసిగి సర్పంచ్ ముత్తురెడ్డి, డి.బెళగల్ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు డీలర్ నరసన్న, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు గుండేష్, రామయ్య, కోసిగి మండలం వైసీపీ నాయకులు నాడుగేని నరసింహులు, దొడ్డి నరసన్న, ఆటో యూని యన్ నాయకులు వెంక టేష్, ప్రభు తదితరులు ఫల పుష్పాలను అంద జేసి నూతన సంవత్సరం శుభా కాంక్షలు తెలియ జేశారు. స్థానిక ఎంపీడీఓకు ఉపాధి పథకం సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పళ్ళను ఇచ్చిన శుభాకాంక్షలు చెప్పారు. అంతేగాక మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ ముట్టురెడ్డికి పంచా యితీ సిబ్బంది, అభిమానులు, కార్యకర్తలు శుభా కాంక్షలు చెప్పారు. ఆ విధంగా అధికారులు, ప్రజా ప్రతి నిధులు నూతన సంవ త్సరం వేడుకలను ఆత్మీ యంగా జరుపుకున్నారు.



కోటి ఆశలతో..కొత్త ఏడాదిలోకి

ఉత్సహంతో యువత



పాములపాడు, ప్రతి ఏడాది జనవరి 1వ రోజు ఒకరికొకరు కరచాలనం చేసుకొని ఉత్స హంగా, ఆనందంగా చెప్పుకునే మాటే హ్యాపి న్యూ ఇయర్. గడిచిన ఏడాదిలో విజయాలు, అప జయాలను నెమరివేసుకుంటూ నూతన సంవ త్సరంలోకి అడుగు పెడుతున్న రోజు. నూతన సంవత్సర 2018 వేడుకలు పాములపాడు మండలంలో ఉత్సహంతో,ఆనందంగా యువత ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఆదివారం సాయంకాలం నుండి బేకరీ దుకాణాలు, వస్త్ర, పూల దుకాణాల వద్ద కొనుగోలు చేసేందుకు ప్రజలతో దుకాణాలు కిటకిటలాడాయి. పోలీస్ అధికారుల ఆంక్షల నేపథ్యంతో సాయంత్రం నుండే మద్యం దుకాణాలు మద్యం ప్రియులతో కిటకిట లాడాయి. ఒకవైపు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోరాదని వాట్షాప్, పెస్బుక్లలో, కర పత్రాల ద్వారా ప్రచారం చేసినప్పటికి పెద్ద ఎత్తున ప్రజలు వేడుకలు జరుపుకున్నారు. కొత్త సంవత్సర స్వాగతం పలికేందుకు ప్రతి ఇంటి ముందు రంగ వళ్ళులు వేశారు. పిల్లలు,పెద్దలు, యువతియువకు లు 2108 కొత్త సంవత్సరాని అహ్వానించేందుకు ఉత్సహంతో ఆనందాలు అకాశానికి అందేలా కేరంతాలు పెట్టారు. ఒకరినొకరు కరచాలనం చేసు కుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కాగితం కని పెట్టాక మనస్సులోని భావాలను అక్షర రూపమిచ్చి ఈ ఏడాదంతా కొత్త ఆశయంతో కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపుకున్నారు. కొత్త సంవత్సరం జనవరి 1న 2018లోకి మనం అడుగుపెట్టాం. అసమానతలు లేని సమాజం దిశగా, అత్యాచా రా లు, హత్యలు, మరణెమాలు లేని సంవత్సరంగా, విధ్వంసాలకు కారణం కాని కాలంగా, ప్రకృతి వైప రిత్యాల బారిన పడని సంవత్సరంగా కొన సాగాలని కమ్మని కలలతో కొత్త సంవత్సరాన్ని స్వాగతిద్దాం.

ఘనంగా నూతన సంవత్సర పూజలు



ఆస్పరి, జనవరి 01, మనం న్యూస్ : నూతన సంవత్సరాన్ని పురష్క రించుకొని మండల పరిధిలోని రామతీర్థంలో వెలిసిన గాయత్రి మాతను భక్తులు దర్శించుకొని పూజలు నిర్వహించారు. బాలురు ఆనందంతో కేక్ ను కట్ చేయడం జరిగింది. మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు అమ్మవా రిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్యాపిలిలో నూతన సంవత్సర వేడుకలు

కేక్ కట్ చేసిన ఎంపీపీ



ప్యాపిలి, జనవరి 01, మనం న్యూస్ : నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మండల పరి షత్ కార్యాలయంలో ఎంపీపీ సరస్వతి గత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అమృత రాజు, ఈవోఆర్డీ ఐజయ్య, టీడీపీ నాయకులు శ్రీనివాసులు, క్రిష్ణమూర్తి, తదిత రులు పాల్గొన్నారు. ప్యాపిలి పోలిస్ స్టేషన్ లో సీఐ రామక్రిష్ణ, ప్యాపిలి పంచా యతీ కార్యాలయంలో సర్పంచ్ గౌసియాబేగం, యూటీఎఫ్ కార్యాలయంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి లతీఫ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడకలు ఘనంగా జరిగాయి.

10
మనం మార్గం
మంగళవారం
2 | జనవరి
2018
www.manamnews.com

తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?

1. తూర్పు దేశాల్లో విప్లవ ప్రతీక అని ఎంఎన్ రాయ్‌ని ప్రశంసించిందెవరు?
1) స్టాలిన్ 2) లెనిన్
3) మావోత్సెటుంగ్ 4) చౌఎన్‌లై

2. రాజకీయాల్లో జోక్యం కల్పించుకున్న తొలి సిక్కు మత గురువు ఎవరు?
1) గురు తేజ్‌బహదూర్
2) గురు అంగద్ 3) గురు అర్జున్‌సింగ్
4) గురు గోవింద్‌సింగ్

3. కిందివాటిలో సరైన జత ఏది?
1) సర్ విలియం స్లీమన్ - థగ్గులను అణిచివేశాడు
2) కాంప్‌బెల్ - పాలెగాళ్లను అణిచివేశాడు
3) సర్ థామస్ హిస్లాప్ - పిండారులను అణిచి వేశాడు
4) పైవన్నీ సరైనవే

4. కలకత్తాలో టెలిఫోన్ ఎక్స్చేంజ్‌ను వైస్రాయ్ రిప్పన్ కాలంలో ఏ సంవత్సరంలో స్థాపించారు?
1) 1881 2) 1882
3) 1883 4) 1884

5. ఆర్కాట్‌ను రాబర్ట్ క్లైవ్ ఏ సంవత్సరంలో ఆక్రమించాడు?
1) 1752 2) 1754
3) 1756 4) 1757

6. గ్రంథాలయ గాంధీ అని ఎవరిని పిలిచేవారు?
1) బసవరాజు అప్పారావు
2) వెలగా వెంకటప్పయ్య
3) రావిచెట్టు రంగారావు
4) చెన్నాప్రగడ భానుమూర్తి

7. 1901లో వ్యవసాయదారులకు రుణాలు ఇవ్వడానికి వ్యవసాయ బ్యాంక్ స్థాపించాలని సూచించిన కమిటీ ఏది?
1) సర్ జేమ్స్ లయల్ కమిటీ
2) సర్ రిచర్డ్ స్ట్రాచీ కమిటీ
3) సర్ ఆంథోనీ మాక్‌డోనాల్డ్ కమిటీ
4) సర్ జాన్ ఉడ్ కమిటీ

8. రేడియో అన్నయ్య అని ఎవరిని పిలిచేవారు?
1) మాదాల వీరభద్రరావు
2) చిలుకూరి వీరభద్రరావు
3) న్యాయపతి రాఘవరావు
4) వెన్నెలకంటి రాఘవయ్య

9. భారత జాతీయ సైన్స్ కాంగ్రెస్‌ను కలకత్తాలో ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1908 2) 1910
3) 1912 4) 1914

10. స్వదేశీ సంస్థానాల రాజులకు వ్యక్తులను దత్తత తీసుకునే హక్కును బ్రిటిషర్లు ఏ సంవత్సరంలో కల్పించారు?
1) 1858 2) 1859
3) 1860 4) 1861

11. అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం తొలి సమావేశం (1943) తాపీ ధర్మారావు అధ్యక్షతన ఎక్కడ నిర్వహించారు?
1) తెనాలి 2) నూజివీడు
3) ప్రొద్దుటూరు 4) నంద్యాల

12. 1929లో నవజీవన్ ట్రస్ట్‌ను గాంధీజీ ఏ ప్రాంతంలో ఏర్పాటు చేశారు?
1) అహ్మదాబాద్ 2) చంపారన్
3) ఎరవాడ 4) పోర్‌బందర్

13. రజనీగంధ కవితా సంకలనం రాసినవారెవరు?
1) కాత్యాయనీ విద్మహే 2) వోల్గా
3) రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
4) పాపినేని శివశంకర్

14. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా ఖిల్లులు ఎవరి నాయకత్వంలో తిరుగుబాటు చేశారు?
1) సామ్ బిసాయ్ 2) సేవారాం
3) చిత్తర్‌సింగ్ 4) కన్ను

15. 1935లో భారత చరిత్ర కాంగ్రెస్ తొలి సమావేశం ఎక్కడ నిర్వహించారు?
1) పుణె 2) నాగ్‌పూర్
3) కటక్ 4) వారణాసి

16. 1921 ఫిబ్రవరి 8న సంస్థానాధీశుల మండలిని ఢిల్లీలో ప్రారంభించిందెవరు?
1) ఐదో జార్జి 2) ఆరో జార్జి
3) డ్యూక్ ఆఫ్ కానాట్
4) ప్రిన్స్ ఆఫ్ వేల్స్

17. ఖైదీల సౌకర్యాల కోసం 64 రోజులు దీక్ష చేసిన జతిన్‌దాస్ ఏ తేదీన మరణించారు?
1) 1928 మార్చి 23
2) 1928 ఏప్రిల్ 16
3) 1929 సెప్టెంబర్ 13
4) 1929 డిసెంబర్ 13

18. సర్వోదయ ఉద్యమం నాయకుడెవరు?
1) మినూమసానీ
2) జయప్రకాశ్ నారాయణ్
3) అచ్యుత్ పట్వర్ధన్
4) ఎంఎన్ రాయ్

19. 1932లో ఆంధ్రలో బీఏ ఉత్తీర్ణులైన తొలి మహిళ ఎవరు?
1) పొణకా కనకమ్మ
2) ఆచంట రుక్మిణి లక్ష్మీపతి
3) డొక్క సీతమ్మ
4) న్యాయపతి కామేశ్వరి

20. కిందివాటిలో సరైన జత ఏది?
1) రాజేంద్ర సింహజీ - ఆపరేషన్ పోలో
2) బట్లర్ కమిటీ - 1927
3) సూర్యసేన్ - మాస్టర్ దా
4) పైవన్నీ సరైనవే

21. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయ నిర్మాణం ఏ సంవత్సరంలో పూర్తయింది?
1) 1601 2) 1602
3) 1604 4) 1606

22. నిజాం రాజ్యం (హైదరాబాద్)లోకి ఆయుధాలను చేరవేసిన సిడ్నీ కాటన్ ఏ దేశస్థుడు?
1) జర్మనీ 2) ఆస్ట్రేలియా
3) ఇటలీ 4) పోర్చుగల్

23. రంగేలీరాజా అని ఏ మొగల్ రాజును పిలిచేవారు?
1) రెండో అక్బర్ 2) షా ఆలం
3) మహ్మద్ షా
4) రెండో బహదూర్‌షా

24. కార్మిక సంఘాలతో వామపక్షాన్ని రూపొందించడానికి భారత్ వచ్చిన బ్రిటిషర్ ఎవరు?
1) జార్జి రస్సెల్ 2) జార్జి ఎలిజన్
3) సర్ స్టాఫర్డ్ క్రిప్స్
4) ఎ.వి. అలెగ్జాండర్

25. ప్లాసీ యుద్ధం (1757) సమయంలో బెంగాల్ గవర్నర్ ఎవరు?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
హిస్టరీ

1) రాబర్ట్ క్లైవ్ 2) కార్టియర్
3) డ్రేక్ 4) వారన్ హేస్టింగ్స్

26. గాంధీజీ.. సబర్మతి ఆశ్రమం నుంచి ఎన్ని రోజులు యాత్ర నిర్వహించి, దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించారు?
1) 21 2) 23 3) 24 4) 26

27. ఏఐసీసీకి ఎన్నికైన తొలి తెలుగు మహిళ ఎవరు?
1) ప్రొణకా కనకమ్మ
2) భారతీదేవి రంగా
3) దువ్వూరి సుబ్బమ్మ
4) దుర్గాబాయి దేశ్‌ముఖ్

28. కిందివాటిలో సరైన జత ఏది?
1) లాండ్ హోల్డర్స్ సొసైటీ - కలకత్తా
2) రామకృష్ణ మిషన్ - బేలూరు
3) గేట్‌వే ఆఫ్ ఇండియా - బొంబాయి
4) పైవన్నీ సరైనవే

29. లీడర్ పత్రిక స్థాపకుడెవరు?
1) డబ్ల్యూసీ బెనర్జీ
2) మదన్‌మోహన్ మాలవ్య
3) విఠల్‌బాయ్ పటేల్
4) మహ్మద్ ఇక్బాల్

30. నిషాన్- ఎ-పాకిస్తాన్ బిరుదు పొందిన ఏకైక భారతీయుడెవరు?
1) మహాత్మాగాంధీ 2) జె.బి.కృపలానీ
3) చరణ్‌సింగ్ 4) మొరార్జీ దేశాయ్

31. రెగ్యులేటింగ్ చట్టం - 1773 ప్రకారం భారత్‌లో ఈస్టిండియా కంపెనీ వ్యాపారం ఎన్ని ఏళ్లకు పరిమితం చేశారు?
1) 15 2) 20 3) 25 4) 30

32. కిందివాటిలో చివరగా జరిగిన చారిత్రక సంఘటన ఏది?
1) మీర్ ఉస్మాన్ అలీఖాన్ లొంగుబాటు
2) గోవా విముక్తికి ఆపరేషన్ విజయ్ నిర్వహణ
3) అల్లూరి సీతారామరాజు మరణం
4) క్రిప్స్ రాయబారం

33. సర్వెంట్స్ ఆఫ్ ద పీపుల్ సొసైటీ స్థాపకుడెవరు?
1) లాలాలజపతిరాయ్
2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) జార్జియాల్ 4) గోపాలకృష్ణ గోఖలే

34. రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలి గ్రంథాన్ని బెంగాలీ భాషలో ఏ సంవత్సరంలో ముద్రించారు?
1) 1910 2) 1911
3) 1912 4) 1913

35. మహాత్మాగాంధీ తన ఐదో కుమారుడిగా ఎవరిని ప్రకటించారు?
1) ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్
2) జి.డి.బిర్లా 3) పొట్టి శ్రీరాములు
4) జమ్నాలాల్ బజాజ్

36. హిందూ, ముస్లిం వాస్తు శైలిలో నిర్మించిన నిర్మాణం ఏది?
1) విఠలాలయం 2) పద్మమహల్
3) ముత్యాలశాల 4) బులంద దర్వాజా

37. 1914లో కలకత్తాలో నిర్వహించిన తొలి భారతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడెవరు?
1) శాంతిస్వరూప్ భట్నాగర్
2) జమ్నాలాల్ బజాజ్
3) ప్రఫుల్ల చంద్రరాయ్
4) అశుతోష్ ముఖర్జీ

38. షాజహాన్ పాలనా కాలంలో భారత్‌ను సందర్శించిన ఇటలీ యాత్రికుడెవరు?
1) నికోలాయ్ మనుక్సి
2) ట్రావెర్నియర్ 3) బెర్నియర్
4) నికోలోకోంటి

39. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతిని అక్టోబర్ 11ను ఏ పేరుతో నిర్వహిస్తారు?
1) కుష్టువ్యాధి నిర్మూలన దినోత్సవం
2) జాతీయ సమైక్యత దినోత్సవం
3) ప్రజాస్వామ్య పరిరక్షణ దినం
4) కిసాన్ దినోత్సవం

40. బిపిన్ చంద్రపాల్ రాజకీయ గురువు ఎవరు?
1) బాలగంగాధర్ తిలక్
2) మహాదేవ గోవింద రనడే
3) డబ్ల్యూసీ బెనర్జీ
4) సురేంద్రనాథ్ బెనర్జీ

41. భరత ఖండంబు చక్కని పాడియావు.. అనే దేశభక్తి గేయాన్ని రాసిందెవరు?
1) కాశీనాథుని నాగేశ్వరరావు
2) చిలకమర్తి లక్ష్మీనరసింహం
3) రాయప్రోలు సుబ్బారావు
4) గురజాడ అప్పారావు

42. భారతదేశంలో మొదటి మహిళా న్యాయవాది ఎవరు?
1) లీలా శాంసన్ 2) టి.మీనాకుమారి
3) దుర్గాబాయి దేశ్‌ముఖ్
4) కార్నేలియా సొరాబ్జీ

43. నేతాజీ బోస్.. విమాన దుర్ఘటనలో తైపీ ప్రాంతంలో ఏ తేదీన అదృశ్యమయ్యారు?
1) 1946 ఆగస్టు 18
2) 1945 అక్టోబర్ 18
3) 1945 ఆగస్టు 18
4) 1946 నవంబర్ 16

44. తొలి తెలుగు పత్రిక సత్యదూత ఎక్కడ ప్రచురించారు?
1) మద్రాస్ 2) బెంగళూరు
3) బళ్లారి 4) కోయంబత్తూరు

45. హైదరాబాద్ రాజ్యంలో కామ్రేడ్స్ అసోసియేషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1939 2) 1941
3) 1943 4) 1944

46. దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతిని డిసెంబర్ 3న ఏ దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించారు?
1) యోగా దినోత్సవం
2) అమరవీరుల సంస్మరణ దినోత్సవం
3) కార్మిక దినోత్సవం
4) వ్యవసాయ విద్యా దినోత్సవం

49. సైనికత్వం, సామ్రాజ్యవాదం.. పెట్టుబడిదారీ వ్యవస్థకు జన్మించిన కవల పిల్లలు అని అన్నదెవరు?
1) బిపిన్ చంద్రపాల్
2) బాలగంగాధర్ తిలక్
3) లాలాలజపతిరాయ్
4) అరవింద ఘోష్

50. హైదరాబాద్ కంటింజంట్ సైన్యాన్ని ఏర్పాటు చేసినవారెవరు?
1) విలియం పామర్ 2) హెన్రీ రస్సెల్
3) హెచ్‌సీ బ్రిగ్స్ 4) కల్నల్ డేవిడ్‌సన్

51. త్యాగశీలి దొడ్డి కొమరయ్య ఏ తేదీన మరణించారు?
1) 1946 జూలై 4
2) 1946 ఆగస్టు 14
3) 1946 సెప్టెంబర్ 16
4) 1946 అక్టోబర్ 4

50. బ్రిటిషర్ల కాలంలో మద్రాస్‌లో కరణంను ఏమని పిలిచేవారు?
1) బనియా 2) తలవరి
3) దుబాసీ 4) కనకపిళ్లై

51. తెలంగాణ సాయుధ పోరాటం - దాని పాఠాలు రాసిందెవరు?
1) రావి నారాయణరెడ్డి
2) చండ్ర రాజేశ్వరరావు
3) పుచ్చలపల్లి సుందరయ్య
4) తరిమెల నాగిరెడ్డి

52. జనగణమన జాతీయగీతాన్ని ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు?
1) 1911 కలకత్తా 2) 1916 లక్నో
3) 1917- కలకత్తా 4) 1920 నాగ్‌పూర్

53. తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?
1) వరంగల్ జైలు
2) మామునూర్ జైలు
3) నిజామాబాద్ జైలు
4) చంచల్‌గూడ జైలు

54. హైదరాబాద్‌లో విక్టోరియా మెమోరియల్ అనాథాశ్రమాన్ని ఎవరు స్థాపించారు?
1) మీర్ మహబూబ్ అలీఖాన్
2) సికిందర్ జా
3) మీర్ ఉస్మాన్ అలీఖాన్
4) అఫ్జల్ ఉద్దౌలా

55. ప్రాచీన కట్టడాల సంరక్షణ చట్టాన్ని కర్జన్ కాలంలో ఏ సంవత్సరంలో చేశారు?
1) 1901 2) 1902
3) 1903 4) 1904

సమాధానాలు

1) 2; 2) 3; 3) 4; 4)2; 5)1;
6) 2; 7) 3; 8) 3; 9) 4; 10) 3;
11) 1; 12)1; 13) 4; 14) 2; 15) 1;
16) 3; 17) 3; 18) 2; 19) 4; 20)4;
21) 3; 22) 2; 23) 3; 24) 2; 25) 3;
26) 4; 27) 1; 28) 4; 29)2 ; 30) 4;
31) 2; 32) 2; 33) 1; 34) 1; 35) 4;
36) 2; 37) 4; 38) 1; 39) 3; 40)4;
41) 2; 42) 4; 43) 3; 44) 1; 45)1;
46) 4; 47) 3; 48) 2; 49)1; 50) 4;
51) 3; 52) 1; 53) 2; 54)1; 55)4.

The synonym of unstinted is

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The World Book Fair (1)/ to be held from January 6 to 14 (2)/ here is having (3)/ a dominant green theme. (4)/ No error (5)

2. Public Works Department officials (1)/ stepped up the discharge from the dam (2)/ to recharge groundwater table, (3)/ improve water supply and meet irrigation need. (4)/ No error (5)

3. A three-judge Bench of Supreme Court on Friday dismissed a petition (1)/ for "one nation, one education board" (2)/ to end disparity in knowledge dissemination (3)/ during the formative years of a child. (4)/ No error (5)

4. While the government is moving ahead(1)/ to implementing mandatory hallmarking of gold, (2)/ which is likely to impart transparency to the jewellery sector, (3)/ several in the trade are resisting its execution.(4)/ No error (5)

5. Drinking water pipes made of stainless steel for transporting water (1)/ are not only after filtration good for health (2)/ but also stop leakage of potable water, (3)/ a precious commodity today. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) People who believe in good luck are more optimistic, more satisfied with their lives, and have better moods.

B) Some encourage the belief in luck as a false idea, but which may produce positive thinking, and alter one's responses for the better.

C) In personality psychology, people reliably differ from each other depending on four key aspects: beliefs in luck, rejection of luck, being lucky, and being unlucky.

D) If "good" and "bad" events occur at random to everyone, believers in good luck will experience a net gain in their fortunes, and vice versa for believers in bad luck. Thus, a belief in good luck may actually be an adaptive meme.

E) According to this theory, one who ascribes their travails to "bad luck" will be found upon close examination to be living risky lifestyles.

F) Others feel a belief in luck has more to do with a locus of control for events in one's life, and the subsequent escape from personal responsibility.

6. What is the SECOND sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) E

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. Their bantering talk seemed ____, but in fact it masked an underlying ____.
1) hostile, antipathy
2) amicable, antagonism
3) jovial, assumptions
4) exasperating, frustrations
5) friendly, geniality

12. Iodine deficiency is ____ in these remote mountain regions; however, it is no longer ____ in the lowlands where iodized salt is available.
1) recorded, unusual
2) rare, sporadic
3) eradicated, common
4) endemic, prevalent
5) diagnosed, controlled

13. A sudden combustion broke ___ at the repository and forced the labourers to ____ the premises.
1) down, empty 2) out, evacuate
3) up, send 4) into, remove
5) even, vacate

14. The mission of cleaning up the Ganga will remain____ without first cleaning the Yamuna - the biggest ____of pollutants into the Ganga.
1) intact, provider
2) integral, supplier
3) vital, dealer
4) incomplete, contributor
5) prominent, trader

15. The Dutch environment is ___ for start-ups and the country ___ companies from all over the world.
1) conducive, attracts
2) favourable, resists
3) hopeful, denounces
4) hostile, draws
5) intimidating, magnetizes



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జనరల్ ఇంగ్లిష్

Directions (Q.No. 16-20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

The idea of holding the World Telugu Conference was first mooted during Sri P. V. Narasimha Rao's chief ministership. But the efforts could not succeed because of two movements. Afterwards Sri Jalagam Vengal Rao's ministry came into power. The government decided to hold the All India Telugu cultural conference to achieve the desired cultural unity. The All India Telugu cultural conference was held for a period of one week after the Ugadi Festival in 1974. Taking into account the enthusiasm that was manifest during the conference, it was decided to hold the First World Telugu Conference during the Ugadi Festival of 1975. Immediately the reception committee and various sub-committees were constituted and the work had been started in right earnest in the month of July 1974. Officials and non-officials, the ruling party and the opposition parties extended their **unstinted** cooperation in organizing the conference. The office of the reception committee started functioning under the guidance of the General Secretary in the Ravindra Bharathi auditorium in July 1974 itself. The Reception Committee was registered under Societies Registration Act. It was also decided to hold programmes like the following: processions, seminars, symposia, felicitations, cultural programmes, book publication, special postal stamp release, Telugus through the ages exhibition. Various sub-committees were asked to look after the planning and execution of these programmes. The expenditure was expected to be Rs. 30 lakhs. The state government released a special grant of Rs. 10 lakhs. It was decided to collect the rest of the money through advertisements, donations and cultural programmes by cine artistes. The government constituted the reception committees, the executive committee, 25 sub-committees and one coordination committee. To get the cooperation of Telugus in other states regional committees were also constituted. These regional committees were of great help in selecting the delegates to the conference, in organizing cultural programmes in those areas and in publishing souvenirs. The year 1975 was declared as the "Telugu Cultural Year" by the state government. Cultural festivals were conducted colourfully and enthusiastically at different places with the assistance of the Academies in the state to **arouse** enthusiasm among the people towards the ensuing First World Telugu Conference. The State Government had issued orders to sing the song "Ma Telugu Talliki Malle Poodanda" composed by Sri Sankarambadi Sundaracharlyulu, compulsorily, after "Vande Mataram" at all the public meetings from November 1. The publicity wing of the conference had published a number of articles for introducing the aims of the conference and the efforts being made for the success of the event. In this connection eight issues of "Telugu Vani", a renowned publication, were released once in ten days. Special supplements were brought out by many journals during the conference.

16. Which of the statements is true as per the passage?
a) The government decided to hold the All India Telugu cultural conference in order to reduce the differences.
b) The All India Telugu cultural conference was held for a period of one week preceding the Telugu New Year.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

17. Identify the wrong statement.
1) The First World Telugu Conference was held after the Ugadi Festival in 1974.
2) Regional committees were of great help in selecting the delegates to the conference.
3) There was great cooperation between the ruling party and the opposition parties in organizing the conference.
4) The government set up several committees to organize the event.
5) Sub-committees were assigned the task of planning and execution of programmes.

18. Which of the statements is true as per the passage?
a) The state government had issued orders to sing Vande Mataram at all the public meetings from November 1, composed by Sri Sankarambadi Sundaracharlyulu.
b) Singing of 'Ma Telugu Talliki Malle Poodanda' at all the public meetings from November 1 was made obligatory.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

19. The synonym of unstinted is:
1) Uncommitted
2) Apathetic 3) Casual
4) Generous 5) Lethargic

20. The antonym of arouse is:
1) Dampen 2) Awaken
3) Stimulate 4) Produce
5) Stir

Directions: (Q.No.21-23) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. This act was a signal to his victim's friends that he was someone to be <u>reckon with.</u>
1) reckoned with 2) reckon at
3) reckon for 4) reckoned too
5) No correction required

22. The language of Darwin was intelligible <u>to experts and non-expert like.</u>
1) to expert and non-experts likewise
2) to experts and non-experts like
3) to experts and non-experts alike
4) for expert and non-experts likely
5) No correction required

23. German leaders <u>denounced the attacks and pleaded for tolerance.</u>
1) denouncing the attacks and pleaded for tolerance
2) denounced the attacks and pleading by tolerance
3) denounced the attacks and pleads for tolerance
4) denounces the attacks and pleaded to tolerance
5) No correction required

KEY

1) 3	2) 4	3) 1	4) 2	5) 2
6) 5	7) 5	8) 3	9) 1	10) 4
11) 2	12) 5	13) 2	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 4	20) 1
21) 1	22) 3	23) 5		

వేప మొక్కలతో శుభకాంక్షలు తెలిపిన విద్యార్థి సంఘం నాయకులు



గురుకుల విద్యాలయంలో



ఎస్ఐ మారుతికి వేప మొక్కలు ఇస్తున్నా నాయకులు

హొళగుంద,డిసెంబర్ 1(మనంన్యూస్)ః నూతన సంవత్సర దినోత్సవ వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా జరుపు కున్నారు.మండల స్థాయి అధికారులు,ఉపాధ్యయులు ,విధ్యా ర్థులు ,విధ్యా ర్థి సంఘాల నాయకులు,వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు,ఎన్నిహితులు,కుటుంబసభ్యులు ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలుపుకుని స్వీట్లు పంచుకున్నారు.ఎస్ఎఫ్ఐ సంఘం నాయకులు గిరి,నాగరాజు ,వీరేష్,మరిమల్ల తదితరులు పాఠశాలల్లో,మండల స్థా యి అధికారులకు,కస్తూరీబా గాంధి బాలికల గురుకుల విధ్యాలయం,ప్రభుత్వ జూని యర్ కళశాలలో,పోలీస్ స్టేన్‌లో ఎస్ఐ మారుతికి,ఎంఈఓ మహబూ బ్జాన్‌కు సాంప్రదాయకంగా వేప మొక్కను అందించి నూతన శుభాకా ంక్షలు తెలిపారు.ఈ వేడుకలను అత్యంత వెభవంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల విధ్యాలయాధ్ కారిణి రేణుక,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి డైరీ వైద్యుడి లాంటిది

- అట్టహాసంగా ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ
- జెఎల్ ప్రమోషన్లలో 40 శాతం రిజర్వేషన్ కల్పించాలి



డైరీ ఆవిష్కరిస్తున్న నాయకులు

కోసిగి, జనవరి 01 (మనం న్యూస్) : ప్రతి ఉపాధ్యాయుడికి డైరీ అనునది ఒక వైద్యుడి లాంటిదని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గురుస్వామి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన కోసిగిలోని యస్.డబ్ల్యూ. పాఠశాలలో ఏపీటీఎఫ్-2018 నూతన డైరీ ని అట్టహాసంగా ప్రారంభించారు. డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గురుస్వామి అధ్యక్షతన స్థానిక యస్.డబ్ల్యూ. పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు ముఖ్య అతిధులుగా హాజరు కాగా ఆ సంఘం మండల అధ్యక్షులు సి.రాముడు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం గురుస్వామి, రాముడు మాట్లాడుతూ డైరీ ఆవశ్యకత గురించి తెలియజేశారు. ప్రతి ఉపాధ్యాయుని సమస్యలు ఎదురైనప్పుడు డైరీ ఒక వైద్యుడిగా దోహద పడు తుందన్నారు. అంతేగాక ప్రభుత్వం నిర్వహించే డిపార్టుమెంటల్ పరీక్షలను ఎదుర్కొనుటకు దిక్సూచిగా ఉపయోగ పడుతుందని వారు తెలిపారు.ప్రభుత్వం పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చెయ్యాలని, 11వ పీఆర్సీ కమిటీని నియ మించాలని డిమాండ్ చేశారు. అంతేగాక ఏకీకృత సర్వీస్ రూల్స్ ఉత్తర్వుల పై విధివిధానాలు రూపొందించి జె ఎల్ ప్రమోషన్లలో అర్హత కలిగిన ఉపాధ్యాయులకు 40 శాతం రిజర్వేషన్ కల్పించాలను వారు కోరారు. కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధ్యక్షు రాలు నాగలక్ష్మి, శోభారాణి, జిల్లా కౌన్సిల్ సభ్యులు శాంత కుమార్, వెంకటరెడ్డి, సంజన్న, నరసయ్య, భీమరెడ్డి, సభ్యులు మహమ్మద్ ఉసేని, మనోహర్, నరసయ్య, తిక్కయ్య, పద్మావతి, శ్యామల, రాము, సూరి తదితరులు పాల్గొన్నారు.

కోడుమూర్ తహసిల్దార్ రామకృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- కోడుమూర్ తహసిల్దార్ రామకృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

కోడుమూర్ (టౌన్), జనవరి 31, మనం న్యూస్ ః కోడుమూర్ మండల రెవెన్యూ ఆఫీసర్ రామకృష్ణకు మండల చౌకదారుల డీలర్స్ అసోసియేషన్ వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఇంతకు ముందు ఏ తహసీల్దారు కూడా పని చేసిన చోటనే నివాసం ఉండలేదు. ప్రస్తుత తహసిల్దార్ రామకృష్ణ చేరిన మొదటి రోజు నుండి కోడుమురులోనే నివాసం ఉంటూ ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ వివిధ గ్రామలలో పెండింగ్ లో ఉన్నఇంటి పట్టాలను సిద్ధం చేసి పంపిణి చేసి కలెక్టర్ రెవెన్యూ అధికారుల మెప్పు పొందినాడు. ఆఫీసుకు వచ్చిన ప్రతి రైతు సమస్యను గ్రామరెవెన్యూఅధికారుల ద్వారా తెలుసుకొని తనపరధిలోని సమస్యలను అక్కడే పరిష్కరించి తనపరధిలో లేని విషయాలను పై అధికారులకు తెలుపుతూ ప్రజల మెప్పు పొందుతున్నాడు. కోడుమురులో అయనకు సీనియర్ కాంగ్రేసు నాయకులు కే హేమాద్రి రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కే మధుసుధన్ రెడ్డి ,మండల కన్వీనర్ కేఈ మల్లికార్జున గౌడ్ ,మాజీ సర్పంచ్ కే ఈ రాంబాబు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు వీరితో పాటురెవెన్యూ ఇన్స్పెక్టర్ మధుమతి, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నాయకులు వెంకట రమణ రెడ్డి, చంద్ర శేఖర్ రావు నారాయణ, పరమేష్,డీలర్స్ అసోసియేషన్ నాయకులు కే ఈ గిడ్డయ్య,శివరాముడు ,శేఖర్ ,పురుషోత్తమ నాయుడు ,శేషిరెడ్డి మరియు మండలలోని డీలర్స్ అందరు ఆయనను కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా



బోల్తా పడిన ట్రాక్టర్

హొళగుంద,డిసెంబర్ 1(మనంన్యూస్)ః తుంగభద్ర దిగువ కాలువ వద్ద వరి గడ్డిలోడుతో ఉన్నా ట్రాక్టర్ సోమవా రం బోల్తా పడింది.పోలంలో వరిగడ్డిని నింపుకుని కాలువ గట్టుకు రావడంతో ట్రాక్టర్‌డ్రైవర్ ట్రాక్టర్‌ను గేర్‌లో నిలపకుండా దిగి వెళ్ళడంతో నివ్‌ట్రల్‌లో ఉన్నా ట్రాక్టర్ ముందుకు వచ్చి కాలువ గట్టు నుండి బోల్తా పడింది.ట్రాక్ట ర్ బోల్తా పడే సమయంలో పక్కన ఎవ్వరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

జోనల్స్ లో బాలికల ప్రతిభ



విద్యార్థులను అభినంధిస్తున్న దృశ్యం

ఆస్పరి, జనవరి 01, మనం న్యూస్ ః మండల పరిధిలోని కారుమంచి గ్రామ జడ్పీహెచ్ ఉన్నత పాఠశాల బాలబాలికలు జోన్సల్ గేమ్స్ లో రన్నరఫ్ గా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినంధన సభ నిర్వహించారు. పత్తికొండ, మంత్రాలయంలో అండర్ 14 విభాగంలో సేపక్ తక్రా, ఖోఖో లో రన్నరఫ్ సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినంధించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఝాన్సీ లక్ష్మిబాయి, ఉపాధ్యాయులు మహబూబ్ బాష, వ్యాయామ ఉపాధ్యాయుడు లతీఫ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్లు,డైరీలు అవిష్కరణ



క్యాలెండర్,డైరీలను విడుదల చేసున్న దృశ్యం

హొళగుంద,డిసెంబర్1 (మనంన్యూస్)ః నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా మండల ఉపాధ్యాయ సం ఘాల నాయకులు నూతన క్యాలెండర్లు,డెరీలను అవిష్కరించారు.స్థానిక ఎంఆర్ఆఇ కార్యాలయం ముందు ఎంఈ ఓ మెహబూబ్‌జాన్,హెబ్బటం పాఠశాల ప్రధానోపాధ్యయుడు శివన్న చేతుల మిదగా ఎపిటిఎఫ్,యుటిఎఫ్,ఎస్‌టి యు శాఖాల సంభందించిన నూతన క్యాలెండర్లు,డెరీలను అవిష్కరన చేసి సంఘం నాయకులకు,ఉపాధ్యయులకు పంపిణి చేశారు.ఈ 2018 సంవత్సరం అందరికి శుభమ కలగాలని ఆకాంక్షించారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతు పిఆర్‌సి బకాయల పాత పెన్‌షన్ విదానాన్ని అమూలు చేయాలని కోరారు.కార్యక్రమంలో నాయకులుముత్తన్న,రాందాస్,కలందర్,ధనుంజయ్,శేషాద్రి,శేషగిరి,దోడ్డబసప్ప,పోతరాజు ,శాంతమూర్తి,అశ్వతప్ప,శేఖరప్ప, శరణప్ప,శాంభవి,షేక్‌సాబ్,అయ్యప్ప,శ్రీనివాస్ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు



కేక్ కట్ చేస్తున్న గౌరు యువసేన జిల్లా అధ్యక్ష్యుడువీనిల్ కూమారు

నందికొట్కూరు, డిసెంబర్ 01, మనంన్యూస్ : నూతన సంవత్సరం అందరికి మంచి జరగలని పాడిపంటలు బాగ పండి రైతులు అభివృద్ధిలోకి రావలెనని గౌరుయువసేన జిల్లా అధ్యక్షుడు సగనాల సన్ని వీనిల్ కుమారు కొరారు. నూతన సంవత్సరం సందర్భముగ స్థానిక వైసీపీ కార్యలయంలో కేక్ కట్ చేశారు.నాయకులకు, కార్యకర్తలకు ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో కాలిన దుస్తులు



కాలిన దుస్తులు

దేవనకొండ జనవరి 01 మనం న్యూస్ : మండల కేంద్రమైన దేవనకొండలోని చాకలి వీధిలో చాకలి రాముడు ఇంట్లో విధ్యుత్ షాక్‌కు గుర్రై దుస్తులు కాలి పోయిన సంఘటన సోమవారం చోటు చేసుకొంది.వివరాల మేరకు తమ దోబి వృత్తి నిమిత్తం గ్రామంలోని కొంద రికి సంబందించిన దుస్తులను దో బి నిమిత్తం తీసుకురావడం జరిగిందని అయితే అనుకోకుండా ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో విధ్యుత్ షాట్ సర్క్యూట్ జరగడంతో దుస్తులు బ్యాగులో ఉన్న నగదు 5వేలతో పాటు నిత్యవసర సరుకులు సామాగ్రి కాలి దాదాపు 50 వేలు నష్ట పోవడం జరిగిందన్నారు.

సిఎం సహాయ నిధినుండి 6లక్షలు పంపిణీ



నందికొట్కూరు, జవనరి 01, మనం న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహాయనిదినుండి మంజూరు అయిన 7మంది బాదితులకు 6లక్షల 50వేల రుపాయల చెక్కును ఇన్ చార్జీ మాంద్ర శివనందరెడ్డి పంపిణి చేశారు. పగిడ్యాల,వీరాపురం, కొళ్ల బావపురం,పీరుసాబు పేట, గ్రామలకు చెందిన బాదితులకు అల్లూ రు గ్రామంలో చెక్కులను అందజేసారు ఈకార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు .

రాజావిష్ణువర్ధన్ రెడ్డికి సత్కారం



రాజావిష్ణవర్ధన్ రెడ్డి ని సత్కరిస్తున్న దృశ్యం

కోడుమూరు(టౌన్), జనవరి 31, మనం న్యూస్ : కోడుమూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి ఎదురురు విష్ణువర్ధన్ రెడ్డి కి నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని వారిని కలిసేందుకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. కానీ పనినిమిత్తం ఆయనలేకపోయే సరికి ప్రజలు నిరాశకు లోనయ్యారు. విష్ణువర్ధన్ రెడ్డి కుమారుడైన రాజవర్ధన్ రెడ్డి కర్నూల్ ఎంపీపీ మరియు రాష్ట్ర గిడ్డంగుల శాఖ ఛైర్మెన్‌ను కలిసి పూలమాలలతో సత్కరించి అభినందనల వెల్లువ కురిపించారు.

జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : యమ్‌పిడిఓ

కొత్తపల్లె, జనవరి 01, (మనం న్యూస్) : నేడు జరుగనున్న జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కేంద్రమైన స్థానిక ఎమ్‌పిడిఓ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో యమ్‌పిడిఓ కమలాకర్ రావు అన్నారు. ఎర్రమఠం గ్రామంలో నేడు జరగబోయే జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే అర్హులైన వృధ్యాప్య, వితంతు, వికలాంగులు ప్రభుత్వం అందించే ఫించన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఎన్‌టిఆర్ గృహవసతి పథకం క్రింద ఇళ్లను మంజూరు చేస్తామని వివరించారు. ఇందుకోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ ఉషారాణి, ఎపియం ఉమామహేశ్వరమ్మ, పశు వైద్యాధికారిణి, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గోన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్‌పిడిఓ

ఖాతాదారుల సేవా కేంద్రం ప్రారంభం



ఖాతాదారుల సేవ కేంద్రమును ప్రారంభోత్సవం చేయుచున్న బ్రాంచి మేనేజరు

మేనేజరు కే చంద్ర శేఖర్

కోడుమర్ (టౌన్), జవనరి 01, మనం న్యూస్ : కోడుమురులో యం డి ఓ ఆఫీస్ ప్రక్కన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారుల సేవ కేంద్రమును బ్రాంచి మేనేజరు కే చంద్ర శేఖర్ ప్రారంబోత్సవంచేసారు అనంతరం అయనమాట్లాడుతూ భారతదేశములో ఏ బ్యాంకు అకౌంట్ నుండి అయిన ఆధార్ ద్వారా డిపాజిట్ మరియు విత్ డ్రా ఎటువంటి అదనపు చార్జీలు లేకుండా చేయవచ్చును.భారతదేశంలో ఏ బ్యాంకు ఖాతాకైనా మని ట్రాన్సఫర్ చేయబడును.మరియు పొదుపు,వ్యవసాయ,గోల్ వ్యక్తిగత రుణాలు చేలించవచ్చును. ఖాతాదారులు ఈ సేవకేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోగలరని తెలియజేసారు. ఈ కార్యకమంలో ఖాతాదారుల సేవ నిర్వాహకులు శివరాముడు,ప్రసాద్ లు పాలోన్నారు.

ఎస్సీ, ఎస్టీ హక్కుల కమిటీ ఏర్పాటు

ప్యాపిలి, జనవరి 01, మనం న్యూస్ : మండల కేంద్రమైన ప్యాపిలిలో ఎస్సీ, ఎస్టీ హక్కుల రాష్ట్ర సంరక్షణ సమితీ ఆధ్వర్యంలో ప్యాపిలి మండల నూతన కమిటీ ఎన్నిక సోమవారం జరిగింది. అంతకముందు కమిటీ సభ్యులు మండల కేంద్రంలో ర్యాలీగా వెళ్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆర్‌అండ్‌బీ గెస్టు హౌస్ నందు ప్యాపిలి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం వ్యవస్థాపకులు సుంకన్న మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల మేరకు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. సంఘం కోశాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మహిళలకు రక్షణ కరువైందని, వారి ఆర్థిక స్వాలంబనకు కుటుంబ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జయశంకర్, ఎం.బాలు, సత్య, వెంకటేష్, మద్దయ్య, నాగరాజు,రాజశేఖర్, సునిల్, పాల్గొన్నారు.




కమిటీ ఏర్పాటు దృశ్యం

ఆధార్ లింక్ పేరిట బ్యాంకుల హింసలు

-బెంబేలెత్తుతున్న వినియోగదారులు



ప్యాపిలి, జనవరి 01, మనం న్యూస్ : మండల కేంద్రమైన ప్యాపిలిలో ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంకు, ఆంధ్రాప్రగతి గ్రామీణ బ్యాంకుల పనితీరు అధ్వాన్నంగా మారడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. తమ ఖాతాకు ఆదార్ లింక్ కోసం వినియోగదారులు బ్యాంకుల వద్ద దాదాపు 3 నుండి 4 గంటల పాటు నిరీక్షించాల్సి వస్తుంది. ప్యాపిలి స్టేట్ బ్యాంకులో ఆధార్ లింక్ కోసం సిబ్బంది తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాట తీరు కూడా ఇబ్బంది కరంగా మారిందని ప్యాపిలి మండల మైనార్టీ నాయకుడు గపూర్ ఆవేధన వ్యక్తం చేశారు. ఇదేమి న్యాయం అని ప్రశ్నించిన వారికి ఎవరితోనైనా చెప్పుకోండి అని మా పనితీరు మారదని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. చదువురాని నిరక్ష్య రాస్యులను మరి ఘోరంగా అవమానిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మూడు బ్యాంకులలో ఆర్థికంగా ఉన్న వారికి ఒక విధంగా, లేనివారికి మరో విధంగా ప్రవర్థిస్తూ అవహేళనకు గురిచేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. నోట్ల మార్పిడిలో మూడు బ్యాంకులలో నగదు మార్పిడి విషయంలో దళారుల ప్రమేయంపై విమర్శలు తలెత్తిన జిల్లా అధికారులు తనిఖీలు చేసినా, బ్యాంకు మూడు శాఖల అధికారులు, తమ సిబ్బంది పనితీరులో మార్పురాలేదు. ఎవరైనా ఫిర్యాదు చేయాలన్న ముందే తమ పై దాడికి వచ్చినట్లుగా గతంలో ప్యాపిలి పోలీసు స్టేషన్ లో నమోదైన కేసులను సాకుగా చూపి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ ఈ విషయంలో చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.



శ్రీమఠం సేవకే పరిమితమైన అధికారులు

మంత్రాలయంలో ట్రాఫిక్ అంక్షలు కరువు

మంత్రాలయం ప్రతినిధి జనవరి01(మనంన్యూస్) : మంత్రాలయంలో జనసమ్మర్థం అధికంగా ఉండే రోజుల్లో ప్రధాన రోడ్డుపై నడవటానికి కూడా వీలు లేని విధంగా ప్రయాణీకుల వాహనాలు డివైడరుకు అటుఇటు పార్కు చేయడం వల్ల బాటసారులు ఇబ్బందులకు గురౌతున్నారు. భక్తుల రద్దీ లేని రోజుల్లో సర్కిల్లో ఇద్దరుముగ్గురు కానిస్టేబుళ్లు డ్యూటిలో ఉంటారు. రద్దీ సమయాలలో మాత్రం ఈ సర్కిల్లో ఒక్కరంటే ఒక్క పోలీసు కూడా కనిపించడని స్థానికులు పేర్కొంటున్నారు. శ్రీమఠానికి వాహనాల పార్కింగ్ స్థలం కావాల్సినంత ఉన్నా పైగా మఠం సెక్యూరిటి ప్రయాణీకులనుంచి వాహనాల పార్కింగ్ ఫీజు పసూలు చేయడం తప్ప వాహనాలను కేవలం పార్కింగ్ స్థలమంలోనే ఉంచాలని చెప్పడంలేదు. పోలీసు అధికారులు నామమాత్రపు విధులు నిర్వహిస్తున్నారని గ్రామీణుల ఫిర్యాదులపై పంచా యతీలు చేస్తూ ఆపై వీరు కేవలం శ్రీమఠం సేవలకే అంకితమౌతున్నారన్న ఆరోపణలు సర్వత్రా వ్యక్తమౌతున్నాయి. ఎక్కడో రాయచూరులో మద్యం సేవించి బస్సులో ప్రయాణం చేస్తూ మంత్రాలయంకు వచ్చినా కూడా కేసులు నమోదు చేయడం జరుగుతోందని బాధితులు ఆరోపించడం గమనార్హం. గత డిసెంబరు 25వ తేదీన క్రిస్టమస్ సందర్భంగా, 2017 చివరి రోజు 31వ తేదీన భక్తులు పెద్ద సంఖ్యలో రావడం జరిగింది. ప్రధానరోడ్డుపై వాహనాలు పార్కుచేయబడి ఉండటం వల్ల భక్తులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక్కడ పార్కు చేయబడిన వాహనాలను తీయించిన పాపానపోలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇలాంటి సమస్యలున్నా పోలీసు అధికారులు మాత్రం సదా మీ సేవలో అంటూ శ్రీమఠంకు పరిమితమౌతున్నారని, తప్పితే వాహనాల తనిఖీలకు అంకితమౌతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక ఇసుక అక్రమ రవాణా యధేక్షగా కొనసాగుతున్నా పట్టించుకొనే నాథుడు కరువైనాడని గ్రామస్తులు పేర్కొంటున్నారు. కొందరు పోలీసులు ఇసుక ట్రాక్టర్ల యజమానులు చేతులు తడిపితే వారి ట్రాక్టర్లను చూసీచూడనట్లు వదిలేస్తున్నారన్న అరోపణలు వినిపిస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తుల ట్రాక్టర్లను పోలీసులు పట్టుకోవడమేలేదని పలువురు ట్రాక్టర్ల యజమానులు ఆరోపించడం జరుగుతోంది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నది వాస్తవం.



రాఘవేంద్ర సర్కిల్లో రోడ్డుపై అడ్డదిడ్డంగా అగిన ఆటోలు

తరచూ లీకౌతున్న డ్రైనేజి సంప్



మంత్రాలయం రెవెన్యూ కార్యాలయం ముందు పారుతున్న మురుగునీరు

మంత్రాలయం ప్రతినిధి జనవరి01(మనం) : మంత్రాలయంలో సమస్యలపై తక్షణం స్పందించే అధికారి కరువైనాడని చెప్పవచ్చు. స్థానిక ఆర్ అండ్ బీ అతిథిగృహంలో ఉన్న డ్రైనేజి సంపులు తరచూ లీకౌతున్నాయి. ఈ నీరు ఆర్ అండ్ బీ అతిథిగృహం ఆవరణతో పాటు, రెవెన్యూ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణల వరకు నిల్వ ఉంటూ దుర్గంధాన్ని వెదజల్లుతోంది. ఆర్ అండ్ బీ అతిథిగృహంలో బస చేసే నాయకులు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. రెవెన్యూ కార్యాలయం ముందు నిల్వ ఉండటం వల్ల ఈ కార్యాలయానికి వచ్చే ప్రజలు ముక్కులు మూసుకుంటున్నారు. ఇక రెవెన్యూ కార్యాలయంలో ఉద్యోగులు ఈ దుర్గంధానికి విధులు ఎలా నిర్వహిస్తున్నారో తెలిడంలేదు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల తరగతి గదుల వరకు ఈ మురుగు నీరు చేరి వారి ఆరోగ్యాన్ని పాడుచేస్తోంది. దీనిపై సంబంధిత శాఖ అధికాకులు మాత్రం స్పందించడంలేదు. తరచూ గ్రామ సర్పంచు భీమయ్య తన సిబ్బందిచేత ఇక్కడ పనులు చేయించి శుభ్రతకు పాటుపడుతున్నారేతప్ప అధికారులెవ్వరూ స్పందించడంలేదు. ఇదేనా మరి స్వచ్ఛ మంత్రాలయం.

మంత్రాలయ పుణ్యక్షేత్రంలో భక్తుల నిలువుదోపిడీ

మంత్రాలయం ప్రతినిధి జనవరి01(మనంన్యూస్) : మంత్రాలయ పుణ్యక్షేత్రంలో భక్తుల నిలువు దోపిడీ కొనసాడుతోంది. సాదారణ రోజుల్లో ఇక్కడి ప్రైవేటు వసతిగృహాల్లో రు 200 చేయని గది భక్తుల రద్దీ సమయాలలో అదే గది అద్దె రు 3000 వరకు చేరుతోంది. అదికూడా ఇన్ని గంటలు మాత్రమే అని ఆ సమయం దాటితే రెండోరోజు బాడుగ వసూలు చేయడం జరుగుతోంది. శ్రీరాఘవేంద్రస్వామి మఠం వసతిగృహాలలో సుమారు 600 గదులకు పైగా ఉన్నా అవి సాదారణ భక్తులకు మాత్రం రద్దీ సమయాలలో ఉపకరించవన్న ఆరోపణలున్నాయి. మొన్నటి క్రిస్టమస్ రోజుల మఠం గదులకు సైతం రెక్కలొచ్చి ధరలు అమాంతం పెంచి మఠం సిబ్బంది భక్తుల నుంచి అద్దెలు ముక్కుపిండి వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపించాయి. ఉత్సవాల సమయాలలో, పండుగల సమయాలలో మఠం గదులు దాతల పేరున రిజర్వు చేయబడినట్లు మఠం అధికారులు బోర్డులు పెట్టడంతో ప్రైవేటు వసతిగృహాల గదుల అద్దెలకు రెక్కలు వస్తాయి. ఇక్కడి ప్రైవేటు వసతిగృహాలలో నియమాలు కనిపించవు, గదుల అద్దె మెనూ బోర్డులు ఉండవు. వీటిని నియంత్రించే అధికారి ఇప్పటి వరకూ ఒక్కరు కూడా మంత్రాలయంకు రాలేంటే ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు. స్థానిక పోలీసులు వీటి నిర్వహణ గురించి పట్టించుకొన్న దాఖలాలు లేవు.



మంత్రాలయంలో ప్రైవేటు వసతిగృహాలు

ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు బైకుసౌండ్లతో అదరగోట్టిన యువత

బైరెడ్డి ఫ్లెక్సి కాల్చివేత



నందికొట్కూరు, జనవరి 01, మనంన్యూస్ : నూతన సంవత్సరం సందర్బముగ రాత్రి8గంటలనుండి యువకులు పలువురు బైకులపై సైలైన్సర్లు తీసివేసి స్పీడుగా తిరుగుతు బాణలు కాల్చుతు విదుల్లోకేకలు వేసుకుంటు నూతనసంవత్సరం వేడుకలు జరుపుకున్నరు.పట్టణంలో అన్ని మద్యం షాప్ లలో మద్యం ఎరులై పారింది, రోడ్లపక్కనే బ్యాచీలుగా కూర్చొని డిన్న ర్లు చేసుకున్నరు. పోలీసులు నిబందనలు ఇక్కడ కనిపించలేదు. అదిరేపోయే సౌండు............ బుల్లేట్లు కు సైలైన్సర్లు సౌండుకు వృద్దులు అదిరి పోతున్నరు. ముఖ్యంగ స్కూల్ పిల్లలు తిరిగే కాలేజిరోడ్డులో పదేపదే రౌండ్లు తిరుగుతూ ప్రజలకు ఇబ్బంది పెడుతున్నరు.ఈవిషయం గతంలో పోలీసుల దృష్టికి తీసుకొని పోయిన ఫలితందక్కలేదని పలువురు ఆరోపించారు మిడుతురు రోడ్డులో మాజీఎమ్మెల్లే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అబినందనలు తెలుపుతు కట్టిన ప్లెక్సిని రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి వేశారు . ఇది తాగుబోతులు చేసిన పని స్థానికులుసిరియస్ గాతీసుకొలేదు.

ఎద్దులు మృతి



మృతి చెందిన ఎద్దులు

ఆస్పరి, జనవరి 01, మనం న్యూస్ : మండల పరిధిలోని కల్లపరి గ్రామానికి చెందిన రమేష్ కు చెందిన ఎద్దులు మేతకు వెళ్లి మృత్యువాత పడినట్లు రైతులు తెలిపారు. ఎద్దుల విలువ దాదాపు లక్షరూపాయలు ఉండవచ్చని రైతులు తెలిపారు. ప్రభుత్వం బాధిత రైతు ను ఆదుకోవాలని వారు కోరారు.

ఎన్టీఆర్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆస్పరి, జనవరి 01, మనం న్యూస్ : జూనియర్ ఎన్టీఆర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు వీరేష్ ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వీరేష్ మాట్లాడుతూ ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో జూనియర్ ఎన్టీఆర్ ఆశయాలను, లక్ష్యాలను అందుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, ప్రతాప్, అక్బర్, మంజు, శివకృష్ణ, హరి, చంద్ర, వీరేష్, తిమ్మప్ప, పవన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర సంబరాలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ఆస్పరి, జనవరి 01, మనం న్యూస్ : స్థానిక ప్రభుత్వ కార్యాలయాలలో నూతన సంవత్సరాన్ని పురష్కరించుకొని కేక్ ను కట్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సలీమ్ బాష, ఎంపీపీ రత్నమ్మ ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ సుఖశాంతులతో, పాడిపంటలతో, సమృద్ధిగా దిగబడులు వచ్చి సంవత్సరం అంతా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, డైరెక్టర్ కృష్ణాయాదవ్, సుదర్శన్, తిమ్మన్న, సంజప్ప తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం



ప్యాపిలి, జనవరి 01, మనం న్యూస్ : మండల కేంద్రమైన ప్యాపిలిలో స్థానిక హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప దీక్షా మాలదారులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. దాత గొల్లలక్ష్మినారాయణ ఆర్థిక చేయూతతో 45 మం ది అయ్యప్ప దీక్ష మాలదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో దేవాలయ అధ్యక్షుడు రాజా నారాయణమూర్తి, గురుస్వాములు సుధాకర్ నాయుడు, రాజామురళి, గిరిస్వామి, నాగేంద్ర, సుదర్శన్, ఇతర భక్తాదులు పాల్గొన్నారు.

వాడవాడల నూతన సంవత్సర వేడుకలు

గూడూరు, జనవరి 1, మనం న్యూస్ః మండలంలోని గ్రామాలు, గూడూరు నగర పంచాయితీ పరిధిలోని పలు ప్రాంతాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం త్సర వేడుకలను పురస్కరించుకొని పిల్లలు, పెద్దలు, మహిళలు ఆలయాలకు వెళ్ళి కొత్త సంవత్సరం అంతా మంచె జరగాలను ప్రత్యేక పూజలు చేసారు. నూతన సంవత్సరం సందర్భంగా టీడీపీ నేతల ఇళ్ళ ముందు సందడి నెలకొంది. ఉధయం కార్యకర్తలు టీడీపీ నేతలకు నూత న సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయాడానికి బారులు కట్టారు. స్థానిక టీడీపీకి చెందిన కౌన్సర్లు నరసింహులు, విజేయుడు, జయన్న, వెంకట్రాముడు, నేతలు టైలర్ మధు, యల్లగౌడు, ట్యాక్షి గిడ్డయ్యతో పాటు మరికొంత మంది టీడీపీ శ్రేణులు నగరపంచాయితీ వైస్ చైర్మెన్ కే. రామంజినేయులు, మాజీ మండలాధ్యక్షుడు బి. కరుణాకర్ రాజు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఎల్. వెంకటేశ్వర్ల ఇళ్ళకు వెళ్ళి కేక్ కట్ చేస్తు పూలమాలతో సత్కరించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసారు.



పూలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న శ్రేణులు



వైస్ చైర్మెన్ రామంజినేయులుకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నేతలు

ఎమ్మెల్యే యం. మణిగాంధి నివాసంలో

కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే యం. మణిగాంధి నివాసంలో నూతన సంవత్స వేడుకలు ఆనందోత్సవాల మధ్య పార్టి నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకొన్నారు. సీనియర్ టీడీపీ నాయకులు డి. సుందరాజు ఆధ్వరంలో గూడూరు టీడీపీ నేతలు నాగప్ప యాదవ్, హనుమంతు, వడ్డె నాగేష్, మునగాల సర్పంచు కాశింగౌడు, బోయ గిరిబాబు, మణిరత్నం, నాగలాపురం ఎంపీటీసీ బజారి మునగలపాడులోని ఎమ్మెల్యే స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలను కోళాహాల మధ్య జరుపుకొన్నారు.

ఎంపీపీ ఈశ్వరమ్మ నివాసంలో



కేక్ కట్ చేస్తు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

మండల అధ్యక్షురాలు కే ఈశ్వరమ్మ నివాసంలో నూతన సంవత్సర వేడుకలను అధికారులు జరుపుకున్నారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి , సూపరిండెండెంట్ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ , జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి గుడిపాడులోని ఎంపీపీ నివాసానికి చేరుకొని పుష్పగుఛ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేసారు.

జన్మభూమి కి ఏర్పాట్లు సిద్ధం

కర్నూలు (కార్పోరేషన్) జనవరి 01, మనం న్యూస్: జన్మభూమి కార్యక్రమాన్ని పురష్కరించుకొని మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలో నిర్వహించే వార్డు సభలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. మున్సిపల్ కమిషనర్ హరినాథ్ అధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం 51 వార్డులలో సభలు నిర్వహించనున్నారు. ప్రతి రోజు 5 వార్డులలో ఈ కార్యక్రమం మున్సిపల్ అధికారులు అధ్వర్యంలో నిర్వహిస్తారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. ప్రజలు తమ సమస్యలను ఇక్కడా అధికారులకు తెలచజేసుకుంటే సమస్య పరిష్కరానికి అధికరాలు తమ వంతు కృషి చేస్తామన్నారు. కమిషనర్ అధ్వర్యంలో అధికరాలను 5 టీంములుగా విభజించి టీమ్‌కు ఒక అధికారిని, అధికారిగా నిమమించి వారి పర్వేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. నేడు జరగబోయే జన్మభూమి కార్మక్రమం వార్డు నెంబర్ 01, 02, .3, 19, 20 వార్డులలో, 03వతేదినా వార్డు నెంబర్ 04,05,06,21,26 లలో, 04 వ తేదిన వార్డు నెంబర్ 07,08,09,27,28 వార్డులలో, 05 వతేదిన 10,11,12,29,30 వార్డులలో, 06 వతేదిన 13,14,15,31,32 వార్డులలో, 07 వతేదిన 16,17,18,33,34 వార్డులలో, 08వ తేదిన 22,23,24,35,36 వార్డులలో, 09 వతేదిన 25,41,42,37,38 వార్డులలో, 10 వతేదిన 43,44,45,39,49,50 వార్డులలో, అకరి రోజున 46,47,48,40,51 వార్డులలో ఈ కార్యక్రమం జరుగనుంది.

నూతన సంవత్సర వేడుకల్లో వైసీపీ నేతలు



గూడూరు, జనవరి1, మనం న్యూస్: నూతన ఇంగ్లీష్ సంవత్సర వేడుకలను గూడూరు మండల వైఎస్సార్ సీపీ నాయ కులు ఘనంగా జరుప ుకున్నారు. సోమవారం వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి చనుగొండ్ల ధౌలా, మండల కన్వీనర్ జులకల్ బాస్కరెడ్డి నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు గౌరివెం కటరెడ్డి ,పాణ్యం ఎమ్మెల్యే గౌరి చరిత స్వగృహంలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ధౌలా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు ఐక్యతో కలసికట్టుగా ప్రజలకు సేవల ందించారని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.

తైక్వాండో క్యాలెండర్ అవిష్కరణ

టిజి వెంకటేష్, టిజి భరత్



కర్నూలు, జనవరి 01, మనం న్యూస్: స్థానిక సంకల్పగ్ టిజి నివాసంలో సోమవారం తైక్వాండా క్యాలెండర్ రాజ్యసభ సభ్యు డు టి.జి వెంకటేష్, ప్రము ఖ పారిశ్రామిక వేత్త టి.జి భరత్ చెతుల మీదుగా క్యాలెండర్‌ను అవిష్కరి ంచారు. ఈ కార్యక్రమాన్ని 100 మంది విద్యార్థులతో అవిష్కరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఒలంపిక్ కార్యదర్శి సి. రామాంజనేయులు, సినియర్ శిక్షకుడు వెంకటేష్ , 100 మంది విద్యార్థులు తదితరలు పాల్గొని నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు.

ఎంఆర్ఓకు శుభాకాంక్షలు



ఎంఆర్ఓకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్ఐ, విఆర్ఓలు

నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎంఆర్ఓ నాగేంద్ర రావు పాములపాడు, జనవరి 01, మనం న్యూస్ః పాములపాడు మండల ప్రజలకు, అధికారులకు, నాయకులకు నూతన సంవత్సర శుభాకా ంక్షలుఎంఆర్ఓ నాగేంద్ర రావు తెలిపారు. సోమవారం ఎంఆర్ఓ స్వంత ఇంటి వద్ద ఆర్ఐ, మండల విఆర్ఓలు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి ఒకరికిఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ నాగేంద్ర రావు మాట్లా డుతూ 2018సం.లో ప్రజలు సంతోషంగా ఉండాలని ఆయన కోరారు.

పూర్వ విద్యార్థి పాఠశాలకు ఉచితంగా క్రీడా సామగ్రి ని అందజేత

పాములపాడు, జనవరి 01, మనం న్యూస్ః పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి ఖాజామొద్దీన్ పాఠశాలకు ఉచితంగా క్రీడా సామాగ్రిని అందజేశారని హెడ్‌మాష్టార్ పుల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులైన దేవానందన్‌కు పూర్వ విద్యార్థి మరియు ఆత్మకూరు నివాసి అయిన వ్యాయామ ఉపాధ్యాయులు ఖాజా మొద్దీన్ బెంగుళూరులో ఉద్యోగం చేసుకుంటూ స్థిరపడి ఉన్నారు. తమ గురువైనా దేవానందన్‌కు గురు దక్షిణగా రూ.5000లు విలువ చేసే క్రీడా సామాగ్రిని అందజేశారని తెలిపారు. 3 క్రికెట్ బ్యాట్స్, 10 బ్యాట్‌మెట్ బ్యాట్స్, 2 సెపక్ తిక్రా,1 నెట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. పూర్వ విద్యార్థి ఖాజా మొద్దీన్ మాట్లాడుతూ తమ గురువు దేవానందన్ సేవలను స్థిర స్థాయిగా గుర్తుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు నరసింహ రావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

11 మందిపై ఎస్సీ ఎస్టీ కేసునమోదు

రుద్రవరం, జనవరి 01, మనం న్యూస్ ః మండల పరిధిలోని నక్కల దీన్నే గ్రామానికి చెందిన 11మంది పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హనుమంతయ్య తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల మేరకు నక్కల దీన్నే గ్రామంలో శనివారం బాలతిమ్మయ్య అనే వ్యక్తి మరణించడంతో గ్రామంలో ఎట్టి పనిచేసే యేగల ఎలీషా అనే వ్యక్తిని మృతదేహాన్ని ఖననం చేయడానికి గుంత తవ్వమని బలవంతం పెట్టడంతో ఎలీషా నిరాకరించడంతో ఆదివారం మధ్యాహ్నం జెసిబి తో గుంత తీసుకొని మృతదేహాన్ని ఖననం చేశారు. ఈ సంఘటనతో గ్రామంలోని దళితులను సాంఘీక బహిష్కరణ చేసేలా దండోరా వేయించి, దళిత కాలనీకి వెళ్లి మంచినీటి పైపులను పగలగొట్టారని ఎలీషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు నక్కలదీన్నే గ్రామానికి చెందిన సగిలి శివశంకరరెడ్డి,సిద్ధి పెద్ద సుబ్బారెడ్డి, పల్లె రాజారెడ్డి, గొల్ల తిరుపాలు, పల్లె గోపాలరెడ్డి, పల్లె వెంకటరాం రెడ్డి, బోయ పకీరయ్య, బోయ మల్లికార్జున, గొల్ల చిన్న సుబ్బరాయుడు, గొల్ల మౌలాలి, గొల్ల ఉసేని లపై ఫిర్యాదుదారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ 11 మందిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విలేకర్లు

గోనెగండ్ల జనవరి 01(మనం న్యూస్) ః మండల కేంద్రమైన గోనెగండ్ల పోలీస్ వారికీ ఎస్ ఐ కృష్ట్ మూర్తికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఎస్ ఐ మాట్లాడుతూ ప్రతి పత్రిక పాత్రికే యినికి శుభాకాం క్షలు తెలుపుతూ సమాజంలో విలేకరి బాధ్యత కూడా చాల ఆవసరమని వారుకూడా సమాజంలో నాల్గొవ స్థానమని కొనియాడారు మండల దినపత్రిక రిపోర్టాలు ఎస్ఐ కృష్ణమూర్తి కి పులా బుకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్య క్రమములో ఆంధ్ర అక్షర గౌస్ మనం న్యూస్ సురేష్ వీరనాయుడు పాల్గొన్నారు.

ఏడాది నిరీక్షణ ఫలించేనా...?



కుటుంబ సభ్యులు, తహశీల్దార్

- రేషన్‌కార్డుల దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదుకు బ్రేక్
- గడువుకు ముందే నిలిపేసిన ప్రభుత్వం

పెద్దకడబరు, జనవరి01 (మనంన్యూస్)ః

ప్రతి పేదోడికి రేషన్‌కార్డును ఇస్తామంటూ గొప్పలు చేప్పే ప్రభుత్వం అమలులో మాత్రం సవాలక్ష కారణాలతో మంజూరులో మోకా లడ్డుతోంది. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని ఏడాదిగా నిరీక్షిస్తున్నా వారి ఆశలు ఫలించేనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఇదివరకే ఇబ్బడి ముబ్బడిగా రేషన్ కార్డులను అందించామన్న భావనతో ఉన్నందునా కార్డుల్లో కోత విధించేందుకు సాంకేతికతను ఏవిధంగా వాడుతుందోన్న ఆందోళన ప్రజల్లో చోటు చేసుకుంది. ఇప్పటికే ఆధార్ నెంబర్‌ను అనుసం. ధానం చేసి ఆన్‌లైన్ ప్రక్రియలో అధికారులు నిమగ్నమయ్యారు. యూఐడీ, ప్రజాసాధికార సర్వే, వెబ్‌ల్యాండ్ వివరాలను పరిగణనలోకి తీసుకుంటే కొత్తకార్డులు వచ్చే పరిస్థితి లేదని పలువురు వాపోతున్నారు. యూఐడీ నెంబర్ సరిపోక పోవడంతో రేషన్‌కార్డులు ఆన్‌లైన్ చేసే క్రమంలో పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో అధికారులు తలలు బాదుకుంటున్నారు. ఆయకట్టు భూమి 2.5 ఎకరాలు, మెట్ట 5 ఎకరాలు ఉన్న రైతు కుటుంబాలకు కార్డులొచ్చే అవకాశం లేదు. ప్రజాసాధికార సర్వేలో కారు, ఫ్రీజ్, స్మార్ట్‌ఫోన్ ఉన్నట్లు నమోదైతే వారికి సైతం కార్డులు అందడం కష్టమనే వార్తలు వినిపిస్తున్నాయి.

నిలిచిన ప్రక్రియః

రెండో తేదీ నుంచి జరగనున్న జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో కొత్తకార్డులిచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని అధికారులు చెబుతున్నారు. అయితే ఇంటింటికీ టీడీపీ, మీకోసం, గ్రామసభల్లో, కొత్తగా వివాహమైన వారు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారు. దీనిలో భాగంగా వచ్చే నెలలో జరిగే జన్మభూమి కార్య క్రమంలో ఆర్హులైన వారికి రేషన్‌కార్డులిచ్చే ప్రక్రియను ప్రారంభించారు. నెలాఖరు నాటికి ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులు నమోదు చేసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. మండల అధికారులు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన ఆన్‌లైన్ చేశారు. అయితే నెలాఖరు వరకు సమయమిచ్చిన ప్రభుత్వం సాంకేతిక కారణాలతో నమోదు ప్రక్రియను 20 రోజులు ముందుగానే నిలిపి వేసింది. ఇప్పటికే మండలంలో 750 వరకు దరఖాస్తులు అందగా వాటిని ఆన్‌లైన్ చేశారు. అయితే ఇంకా ఆన్‌లైన్ చేయాల్సినవి చాలా ఉన్నాయి. వాటిని సర్వర్ ఓపనైతే ఆన్‌లైన్ చేస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం మాత్రం కొత్తకార్డులను ముద్రించే సమయం లేనందునా ఆన్‌లైన్ ప్రక్రియను నిలిపివేశారని అధికారులు చెబుతున్నారు. ఏదిఏమైనా కొత్త కార్డుల మంజూరులో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఆన్‌లైన్ ప్రక్రియ నిలిచిన మాట వాస్తవమేః తహశీల్దార్ రమాదేవి

దరఖాస్తుదారుల వివరాలను ఆన్‌లైన్ చేసే ప్రక్రియ నిలిచిపోయిన మాట వాస్తవమే. కారణాలు తెలియవు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్‌కార్డులు ఇస్తాం. అర్హులైన వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశాం. ఇంకా కొన్ని మిగిలిపోయాయి. సాంకేతిక సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం.

స్వామివారి సన్నిధిలో రాధాకృష్ణన్



శ్రీరాఘవేంద్రస్వామి సన్నిధిలో మాజీ మంత్రి రాధాకృష్ణన్

మంత్రాలయం ప్రతినిధి జనవరి01(మనంన్యూస్)

శ్రీరాఘవేంద్రస్వామిని దర్శించుకొనేందుకు తమిళనాడు మంత్రి రాధాకృష్ణన్, మాజీ మంత్రి చెన్నయ్య సోమవారం ఉదయం మంత్రాలయం చేరుకున్నారు. రాజకీయ హోదాలను పక్కనబెట్టి సాధారణ భక్తుల్లా వారు గ్రామ దేవత మాంచాలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీమఠంలో శ్రీరాఘవేంద్రస్వామి బృందావనాన్ని దర్శించుకున్నారు. శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు వారిని శ్రీమఠం సాంప్రదాయాల మేరకు ఘనంగా సన్మానించి తీర్థ, ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

ఉచిత శుద్ధ జల కేంద్రం ఏర్పాటు



శుద్ధ జల కే్రదాన్ని ప్రారంభిస్తున్న విశ్వనాథ్‌రెడ్డి

దేవనకొండ, జనవరి 01, మనం న్యూస్ ః

దేవనకొండ ప్రభుత్వాస్పత్రి సమీపంలో విశ్వభారత స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో సోమవారం సంస్థ ప్రెసిడెంట్ విశ్వనాథ్‌రెడ్డి ఉచిత శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలతో పాటు మండల పరిధిలోని గ్రామాల ప్రజలు నిత్యం వారి పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తుంటారని, గ్రామంలో శుద్ధ జల కేంద్రం లేనందునా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాబట్టి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 60 లీటర్ల ట్యాంకు ద్వారా ఉచిత శుద్ధ జల కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందుకు కుంకనూరు గ్రామానికి చెందిన బసవరాజు పాటిల్ నీటిని ఉచితంగా సరఫరా చేయడానికి ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేణుకుమార్ బండ్లయ్య, విజయభాస్కర్‌రెడ్డి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా న్యూఇయర్ వేడుకలు

శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 01, మనం న్యూస్ ః

సున్నిపెంటలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను సున్నిపెంటలో స్థానిక ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. అర్ధరాత్రి నుంచి యువకులు ఉత్సాహంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకులు కట్‌చేసి మిత్రులకు, బంధువులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపారు. కాలనీలోని దేవాలయాలు, పలు చర్చిల్లో అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్థనలు, పూజలు చేశారు. అనంతరం కేక్‌లను కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన నూతన సందర్భంగా ఆదివారం ఉదయం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టర్ హెచ్.ఓబులేసు, ఐటీడీఏ కార్యాలయంలో పీవో కె.రామశేషు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కేవీ శ్రీనివాసులు, ఏఎంవో కార్యాలయంలో ఏఎంవోకు సిబ్బంది, మిత్రులు బోకేలతో, స్వీట్స్, పండ్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు రాజకీయ నాయకులకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, స్థానికులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా అర్ధరాత్రి వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా టూటౌన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ భద్రతా చర్యలు చేపట్టారు. అలాగే ఉదయం కాలనీలోని సాయిబాబా, వెంకటేశ్వరస్వామి, రామాలయం తదితర దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



యువకులతో మాట్లాడుతున్న ఎస్ఐ ఓబులేష్

ఎమ్మెల్యేకు అభిమానుల శుభాకాంక్షలు



స్థానికులతో ఎమ్మెల్యే ఐజయ్య

నందికొట్కూరు రూరల్, జనవరి 01, మనం న్యూస్ ః

నందికొట్కూరులోని ఎమ్మెల్యే ఐజయ్య స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. సోమవారం ఉదయం నుంచి పార్టీ అభిమానులు, కార్యకర్తలు.. ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు క్యూకట్టారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల కన్వీనర్లు, పార్టీ నాయకులు కేక్‌లు, పూల మాలలతో ఆయన్ను ముంచెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవున్ని కోరుకున్నాట్టు తెలిపారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఎమ్మెల్యే ఐజయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.